విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
ద్విభాషా దినపత్రిక
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 214 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 1 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 214 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 1 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ఏపీలో భారీ వర్షాలు.. విపత్కర పరిస్థితుల్లో డ్రోన్ టెక్నాలజీ వాడాలి



అమరావతి: ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో 3 రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. పలు శాఖల అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.సీఎస్, డీజీపీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా దృష్టి పెట్టాలన్నారు. అల్లూరి జిల్లలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన ఘటన జరిగిందన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఘటనకు కారణాలపై విచారణ జరపాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల తీవ్రత దృష్ట్యా మరింత సమర్థంగా పనిచేయాలన్నారు."వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అప్రమత్తతతో ఉంటే ప్రజల ఇబ్బందులు తగ్గించవచ్చు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని పరిశీలించాలి. పట్టణాల్లో రోడ్లపై నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది. పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలి. జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలి. కాల్వలు, వాగులను దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు. వాట్సాప్ గ్రూపుల ద్వారా సమన్వయంతో పని చేయాలి. విపత్కర పరిస్థితుల్లో డ్రోన్లు వంటి టెక్నాలజీని విరివిగా వాడాలి. భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్‌లు పంపాలి. ప్రభుత్వం ఆదుకుంటుందన్న నమ్మకం కల్పించేలా అధికారులు పనిచేయాలి. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి. విజయవాడలో ఇంటిపై కొండ చరియలు విరిగిపడటం బాధాకరం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది" అని చంద్రబాబు తెలిపారు.

**ఇబ్బందులుంటే ఒకట్రెండు రోజుల్లో పింఛన్ల పంపిణీ చేయొచ్చు**

ఏపీలో భారీ వర్షాలున్న ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకటి, రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేయవచ్చని చెప్పారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకురావద్దని, టార్గెట్ పెట్టవద్దని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలు లేని ప్రాంతాల్లో యథావిధిగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ 2 నుంచి అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అనర్హుల పింఛన్లు తొలగించాలని యోచిస్తున్నామన్నారు. ఏపీలో పింఛన్ల పంపిణీ వేగంగా సాగుతోంది. ఉదయం నుంచే నగదును లబ్ధిదారులకు అందజేస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలు మినహా ఇతరచోట్ల పంపిణీ చేపట్టారు. సెప్టెంబర్ 1న సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టారు.

# అందరికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించేంత వరకు ఆగేదిలేదు



దిల్లీ: ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు.సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ- మేరఠ్, మదురై- బెంగళూరు, చెన్నై- నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్- లఖ్‌నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు. అలాగే, చెన్నై ఎగ్మోర్- నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వల్ల రెండు గంటలు, మదురై- బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల గంటన్నర వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోదీ చెప్పారు.

# తెలంగాణలో భారీ వర్షాలు.. స్కూళ్లకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం: సీఎస్



హైదరాబాద్: తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎస్ శాంతి కుమారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల విషయంలో చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు సీఎస్ పలు సూచనలు చేశారు."ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలి. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం కూడా ఉంది. కలెక్టరేట్లు, జీహెచ్ఎంసీ, సచివాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి.లోతట్టు, వరద ప్రాంతాలకు ప్రజలకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలి. ఉద్ధృతంగా ప్రవహించే వాగుల వద్ద ఒక అధికారిని పెట్టి పర్యవేక్షించాలి. స్కూళ్లకు సెలవులపై పరిస్థితిని బట్టి కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలి. మంచినీటి ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి. అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యబృందాలను అప్రమత్తం చేయాలి. హైదరాబాద్‌లో మ్యాన్ హోళ్లు తెరవకుండా నిఘా పెట్టాలి" అని సీఎస్ తెలిపారు.

# వరద ప్రాంతాల్లోని ప్రజలు బయటకు రావద్దు



అమరావతి: వరద ప్రాంతాల్లోని ప్రజలు బయటకు రావద్దని మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలర్ట్ మెసేజ్‌లు గమనించి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొండ చరియలు విరిగిపడే, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తెదేపా నేతలు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని కోరారు. విపత్తుల కష్ట సమయంలో తెదేపా అండగా ఉంటుందనే భరోసా కల్పించాలన్నారు.

# ఇరు దేశాల మధ్య సంబంధాల్లో హసీనా అప్పగింతే కీలకం: బీఎన్‌పీ



న్యూఢిల్లీ : భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల సరికొత్త అధ్యాయం ప్రారంభంలో మాజీ ప్రధాని హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రూల్ ఇస్లాం ఆలంగిర్ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూదిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్‌పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు. గతంలో ఉన్న విభేదాలను మరిచి తాము ముందుకు వెళ్లాలనుకుంటున్నామన్నారు. భారత భద్రతకు ముప్పు కలిగించే ఎటువంటి చర్యలనైనా తమ భూభాగంపై అనుమతించబోమన్నారు. ఒక వేళ బీఎన్‌పీ ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో అధికారం చేపడితే అదానీతో గతంలో అవామీ లీగ్ కుదుర్చుకొన్న ఒప్పందాన్ని పునః సమీక్షిస్తామని ఆలంగిర్ తేల్చిచెప్పారు. ఆ ఒప్పందం బంగ్లాదేశ్ ప్రజలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందన్నారు. ఇక బంగ్లాదేశ్ ప్రజలను అర్థం చేసుకోవడంలో భారత్ దౌత్యం విఫలమైందని అభిప్రాయపడ్డారు. ప్రజా తిరుగుబాటుతో హసీనా ప్రభుత్వం కూలిపోయినా.. న్యూదిల్లీ బీఎన్‌పీతో సంప్రదింపులు జరపడంలేదని తెలిపారు. ఇప్పటికే అమెరికా, చైనా, యూకే, పాకిస్థాన్ తమను సంప్రదించాయని గుర్తు చేశారు. మైనార్టీ రక్షణ బంగ్లాదేశ్ అంతర్గత విషయమని తేల్చిచెప్పారు. హిందువులపై దాడులు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. వాటిల్లో చాలా వరకు రాజకీయ ప్రేరితమైనవి వెల్లడించారు. ఏడాదిలోగా దేశంలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో చేసిన నేరాలు, అవినీతికి షేక్ హసీనా ఢాకాలో కచ్చితంగా విచారణను ఎదుర్కొని తీరాల్సిందేని పేర్కొన్నారు. ఆమెకు , అవామీలీగ్‌పార్టీకి అండగా నిలిస్తే.. తమ దేశంలో భారత్‌పై అభిప్రాయం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికే పలు మార్లు బీఎన్‌పీ హసీనా అప్పగింత డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. కొన్ని వారాల క్రితం ఆలంగిర్ డిమాండు చేశారు. భారత్ నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని అప్పట్లో ఆరోపించారు. హసీనా హయాములో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలకు ప్రత్యేక బలగాలు



అమరావతి: రాష్ట్రంలో భారీ వర్షాలపై హోం, విపత్తు నిర్వహణ శాఖ అప్రమత్తమైంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్‌లో మాట్లాడి సమీక్షించారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని ప్రత్యేక బలగాలకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడలో కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందడంపై హోం మంత్రి విచారం వ్యక్తం చేశారు.

**భారీ వర్షాలపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష**

భారీ వర్షాలపై ప్రజల్ని అప్రమత్తం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. విజయవాడలో పలు ప్రాంతాలు నీటమునగడంపై ఆరా తీశారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో నీరు పారేలా అడ్డంకులు తొలగించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మ్యాన్ హోల్స్, విద్యుత్ స్తంభాల విషయంలో అప్రమత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులంతా అందుబాటులోనే ఉన్నారని, వర్ష ప్రభావం తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.

# భారీ వర్షాలకు విజయవాడలో నలుగురి మృతి.. పరిహారం ప్రకటించిన సీఎం



విజయవాడ: భారీ వర్షాలకు విజయవాడలోని మొగల్రాజపురంలో ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.బండరాళ్లు విరిగి ఇళ్లపై పడిన ఘటనలో మేఘన, బోలెం లక్ష్మి, లాలు, అన్నపూర్ణ ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలపై అధికారులతో సీఎం మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉన్న చోట నుంచి స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశంపై కసరత్తు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అటు ప్రజలు, ఇటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను ప్రజలు పాటించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

# ముందు ఆ సంగతి చూడండి

## మమతాకు కేంద్ర మంత్రి స్ట్రాంగ్ కౌంటర్




న్యూఢిల్లీ : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు విషయంలో పశ్చిమ్‌బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, కేంద్రం మధ్య లేఖాస్త్రాలు సాగుతున్నాయి. మమతా బెనర్జీ పంపిన రెండో లేఖపై కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవి తీవ్రంగా స్పందించారు.హత్యాచార ఘటనలకు పాల్పడేవారిని శిక్షించేందుకు కఠినచట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా డిమాండ్ చేశారు. అలాగే నిర్దిష్ట కాలపరిమితిలో కేసుల్ని పరిష్కరించేలా ఆ చట్టం ఉండాలని మరోసారి తన లేఖలో అభ్యర్థించారు. వారం రోజుల కిందట ప్రధానికి మమతా తొలిసారి లేఖ రాసిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవి సోషల్ మీడియా వేదికగా లేఖను విడుదల చేశారు. బెంగాల్‌లో ఫాస్ట్ కోర్టులు ఉన్నా.. వాటి పనితీరు సరిగ్గా లేవంటూ ఆక్షేపించారు."కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రాష్ట్రప్రభుత్వం సరిగా అమలుచేస్తే.. అటువంటి నేరాలకు పాల్పడినవారికి కఠినమైన శిక్షలు పడతాయి. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చే అవకాశం ఉంది. చట్టాల ప్రకారం నిర్దేశిత సమయంలోగా తుది తీర్పు దక్కాలంటే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ బాధ్యతలు సక్రమంగా పాటించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించి కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయి. కానీ, బెంగాల్‌లో మాత్రం ఫాస్ట్ కోర్టుల పనితీరు బాగోలేదు. దాదాపు 48వేలకుపైగా అత్యాచార, పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని త్వరగా పరిష్కరించాలంటే అదనంగా మరికొన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేయాలి. ఇవేవీ చేయకుండానే కేంద్రంపై విమర్శలు చేయడం సరైందికాదు. ముందుగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటుచేయాలి" అని అన్నపూర్ణ దేవి పేర్కొన్నారు. మహిళలకు భద్రత కల్పించడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఎడిటోరియల్

## అంతరిక్షంలో పైపైకి...

అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయపరంపర వాణిజ్యపరంగా కాసుల వర్షం కురిపించటం కొత్తేం కాదు. అంతరిక్షంలో మనకన్నా చాలాముందే అనేక విజయాలు నమోదు చేసుకున్న దేశాలకు సైతం ఈ విషయంలో మన ఇస్రో సంస్థ దీటుగా నిలిచిన వైనం కూడా పాత కథే.మరోసారి దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష సలహా సంస్థ నోవాస్పేస్ నివేదిక ధ్రువపరిచింది. గత పదేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ కొచ్చిన ఆదాయం 6,300 కోట్ల డాలర్లని నివేదిక తెలిపింది.అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 96,000 మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే మున్ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు.అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా 2020లో 54 స్టార్టప్‌లుండగా ఇప్పుడవి 200కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 18 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది.అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. 1975లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు.పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో 1,300 కోట్ల డాలర్లు వ్యయం చేయగా 6,300 కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. 2014లో ఈ ఆదాయం కేవలం 3,800 కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది.అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం 6జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి.ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో 8 లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది.ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం 2 శాతం. దీన్ని 2034 నాటికి 10 శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి.అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్ధ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది.

# గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో ముగిసిన శ్రావణ మాసం పూజలు



(రామసముద్రం) ఆగస్టు 31 రాయల్ జర్నలిజం: మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన మహావిష్ణువు అవతార పురుషుడు గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం పూజలు నాలుగవ శనివారం తో ముగిసాయి.ఈ సందర్భంగా నాల్గవ శనివారం ఆలయం లో భక్తుల తో కిక్కిరిసిపో పోయింది. స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ ఆలయ కమిటీ ఛైర్మన్ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.క్యూలైన్లలో భక్తులతో నిండి పోయాయి.దీనితో అధిక సంఖ్యలో భక్తులు గుడి బయట గంటల తరబడి నిలబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు కర్ణాటక బెంగుళూరు తమిళనాడు చిత్తూరు జిల్లా అన్నమయ్య జిల్లా తిరుపతి జిల్లా నుంచి భారీ సంఖ్యలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కమిటీ సభ్యులతో కలిసి వారికి క్యూ లైన్ లో ఉన్న భక్తులకు త్రాగునీరుని అందించి స్వామివారి దర్శనం సులభంగా జరిగేటు ప్రత్యేక స్వరావ చూపారు. వీరికి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆలయం వద్ద ప్రత్యేక సేవలు అందించారు. వృద్ధులు,చంటి పిల్లల తల్లులు,వారికి ప్రత్యేక దర్శనం చేయించారు.స్వామి వారిని ప్రజాప్రతినిధులు,అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్ లో నుంచి ఆలయం వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.



# శివాజీ నగర్ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

రాయల్ జర్నలిజం(చింతకొమ్మదిన్నె) ఆగస్టు, 31: కడప పులివెందుల రహదారిలోని చింతకొమ్మదిన్నె మండలం శివాజీ నగర్ గ్రామంలో ఆకాశవాణి కేంద్రం ప్రక్కన వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నాల్గవ వారం కావడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు తెల్లవారుజామున ఆంజనేయ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. చింతకొమ్మదిన్నె. పెండ్లిమర్రి. వల్లూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఉద్యోగులు విద్యార్థులు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఆలయ



కమిటీ నిర్వాహకులు దగ్గర ఉండి అన్నసంతర్పణ నిర్వహించారు.సాయంత్రం ఆంజనేయస్వామిని పురవీధుల్లో ఊరేగించారు.

# ఒకటవ తేదీ ఆదివారం కాబట్టి ముందుగానే పెన్షన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ది



రాయల్ జర్నలిజం (కుప్పం )ఆగస్టు 31 వృద్ధులు వితంతువులు వికలాంగులు ఇబ్బంది పడకూడదని ఆదివారం సెలవు కాబట్టి ఒక దినం ముందుగానే పెన్షన్లు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దే అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ కౌన్సిలర్ దాము మాజీ ఎంపీపీ వెంకటేష్ మైనార్టీ సీనియర్ నాయకుడు ఆన్సర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం . వీరితో కలిసి కుప్పం మున్సిపాలిటీ నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఈరోజు ఉదయం నాలుగు గంటల నుండి ప్రారంభమై పండగ వాతావరణంలో జరిగిందన్నారు . వృద్ధులు వితంతువులు వికలాంగులు చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఎల్లప్పుడూ ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని దీవెనలు ఇచ్చారని తెలిపారు చంద్రబాబు ముందు చూపునకు ఎవరు సాటి రాలేరని 1999లో సీఎం గా చంద్రబాబు ఎన్నికైన తరువాత ప్రతి ఒక్కరూ ఆయనకు సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంటూ కితాబు ఇచ్చేవారు ఈ గుర్తింపు అంత సులభంగా త్వరగా వచ్చేది కాదు దాని వెనుక ఎంతో కఠోర శ్రమ ఉంటేనే వస్తుంది చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలను దేశంలోని అనేక రాష్ట్రాల్లో అనుసరిస్తున్నాయి సూపర్ సిక్స్ ను సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని చెప్పారు అన్నా క్యాంటీన్లు మళ్లీ అందుబాటులోకి రావడం ప్రతి పేద వాడి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని చెప్పారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిత్యం ఆలోచిస్తున్నా ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుగా రే అని చెప్పారు జగన్ ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని చెప్పారు అందుకే వారికి 11 సీట్లతో కూడిన క్రికెట్ టీం ను ప్రజలు అందించారని చెప్పారు ఏది కూడా అనుకున్న వెంటనే అయిపోదు దానికి సమయం పడుతుంది ఈ విషయాన్ని జగన్ రెడ్డి బ్యాచ్ అర్థం చేసుకోవాలని తెలిపారు చంద్రబాబు పేరు చరిత్రలో నిలిచిపోతుందని భారతదేశ రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ పేరులా చంద్రబాబు పేరు కూడా సువర్ణ అక్షరాలతో నిలుస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు తిరుమగళ్ శకుంతలమ్మ కొత్తపేట టిడిపి మైనార్టీ నాయకుడు ఇమ్రాన్ మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉమర్ జాలు సుబ్రహ్మణ్యం మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చలో విద్యుత్ శాఖ సీఎం డి కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామాంజులు

రాయల్ జర్నలిజం( రాయచోటి )ఆగస్టు30 : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ కార్మికుల సమస్యలును పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతి లోని ఎస్ పి డి సి ఎల్ వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయాలని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. వి. రమణ కోరారు.శుక్రవారం స్థానిక విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చలో తిరుపతి గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిస్కం అధ్యక్షులు కే. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 23,500 మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, 2022 పి ఆర్ సి ఏరియర్స్ ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అన్ స్కిల్డ్ కార్మికులకు స్టిల్ చేసి స్కిల్డ్ వేతనం ఇవ్వాలని, కొత్త ఆపరేటర్లకు, పాతఆపరేటర్లకు సమానంగా వేతనాలు ఇవ్వాలని, ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ మెన్ ను నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ గా పని స్తున్న ఐ టి ఐ విద్యార్హత ఉన్న అన్ స్కిల్డ్ కార్మికులకు స్కిల్డ్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని, కొత్త ఆపరేటర్లుగా ఉన్న వారందరికీ పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని, మీటర్ బిల్ ఏజెన్సీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్ పి ఎం కార్మికులకు కనీస వేతనం, ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ



సౌకర్యం కల్పించాలని, ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్ ను నియమించాలని, పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 10 లక్షలు ఇవ్వాలని, కార్మికుడికి గానీ, కార్మిక కుటుంబాల్లో గాని ఏదైనా అనారోగ్య సమస్య, ప్రమాదాలు సంభవించినప్పుడు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. చలో తిరుపతి కార్యక్రమానికి జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , యు ఈ ఈ యు .ప్రధాన కార్యదర్శి ఏ. వి. రమణ యు.ఈ.సి.డబ్ల్యూ.యు డివిజన్ అధ్యక్షులు నగేష్ గౌడ్ ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, నాయకులు రామాంజులు, శ్రీధర్, విశ్వనాథ,తదితరులు కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు

# బాల్యవివాహం చేసినందుకు 7 మంది అరెస్టు- ఎస్సై



రాయల్ జర్నలిజం (గాలివీడు )ఆగస్టు 30: గాలివీడు మండలం లోని చీమలచెరువు పల్లి గ్రామం, రెడ్డివారిపల్లి నందు మైనర్ బాలికను తమ తల్లిదండ్రులు మరియు వారి బందువులు వివాహం కుదిర్చి 22.08.2024 వ తేదీన వివాహం చేసినారు.సదరు విషయమై గాలివీడు మండలం .ఐ సి డి ఎస్. సూపర్ వైసర్ ఫిర్యాది మేరకు గాలివీడు పోలీసు స్టేషన్ నందు బాల్య వివాహ నేర చట్టం క్రింద కేసు నమోదు చేయడమైనది.ఈ కేసు నందు పెళ్ళి కుమారుడితో పాటు ఈ పెళ్ళికి సహకరించిన తల్లిదండ్రులు మరియు బందువును 31.08.2024 వ తేదీన అరెస్టు చేశామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కావున గాలివీడు మండలంలో ఎవరైనా బాల్య వివాహాలు చేసినా వారికి సహకరించినా వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు.

# సమాజానికి తమ వంతు బాధ్యతగా సేవ చేయాలి

### అనాధ పిల్లలకు టీ షర్టు పంపిణీ



రాయల్ జర్నలిజం(చెన్నూరు )ఆగస్ట్31: సమాజంలో బాధ్యతగల పౌరులుగా తమ వంతు తాము వీలైనంత సేవ చేయాలని స్ప్రెడ్ స్మైల్స్ కో ఫౌండర్ తన్మైసాయ్ అన్నారు. స్ప్రెడ్ స్మైల్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలోశనివారం ప్రకాష్ నగర్ పాఠశాలలో 86మంది పిల్లలకి నూతన టీ షర్టుల పంపిణీ కార్యక్రమంచేపట్టారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సేవే మార్గం సేవే ధ్యేయంగా తమకు వీలైనంత సమాజ సేవ చేయాలని మరియు ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించిన నవ్య, జైన్, నవీన్, చరిత, సుప్రియ, నందిని, సాగర్, నంధా కు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు రావాలని అలా ప్రతి ఒక్కరు సేవకై నడుం బిగించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అయినా ఆయేషా, కాశి తదితరులు పాల్గొన్నారు.

# వై వి యు ఉద్యోగి సూర్యనారాయణ రెడ్డి సేవలు మరువరానివి

### వై వి యు ఇన్చార్జ్ కుల సచివులు. ఎస్. రఘునాథ రెడ్డి



రాయల్ జర్నలిజం(కడప)ఆగస్టు, 31: యోగి వేమన విశ్వవిద్యాలయం అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ కె. సూర్యనారాయణ రెడ్డి సేవలు ప్రశంసనీయమని వై వి యు కుల సచివులు. ఎస్. రఘునాథ రెడ్డి కొనియాడారు. శనివారం విశ్వవిద్యాలయం గ్రంథాలయంలో పదవి విరమణ సందర్భంగా గ్రంథాలయం సిబ్బంది సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుల సచివులు ఎస్. రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగి సూర్యనారాయణ రెడ్డి కి శాలవా కప్పి పూలమాలతో సత్కరించారు. ఆయనకు జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా కుల సచివులు ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ పలు డిపార్ట్మెంట్లలో పనిచేస్తూ సూర్యనారాయణ రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. గ్రంథాలయం అసిస్టెంట్లు బి. డాక్టర్ ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో సూర్యనారాయణ రెడ్డి ఏడేళ్ల పాటు చక్కటి బాధ్యతతో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని, ఈరోజు ఆయన పదవీ విరమణ చేయడం తమకు బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆఫీస్ సూపరింటిండెంట్ శ్రీనివాస ప్రసాద్. జూనియర్ అసిస్టెంట్ శివ ప్రసాద్. గ్రంథాలయం లైబ్రరీ అసిస్టెంట్లు గ్రేడ్ వన్. డాక్టర్ బి ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్. జూనియర్ అసిస్టెంట్లు ఎం రాజశేఖర్ రెడ్డి. ఎం షబ్బీర్ అహ్మద్. పి పవన్ కుమారి. సి శివకుమారి. బి గోపాల్ నాయక్. ఎం ఆంజనేయులు. ఆఫీస్ సబార్డినేట్ ఎన్ గోపాలకృష్ణ. సి ప్రభావతి శాలువా కప్పి పూలమాలతోసూర్యనారాయణ రెడ్డిని సత్కరించారు.

## ఒకే నెలలో రెండు పెన్షన్ పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదే



ఎటపాక:ఆగస్ట్ 31 రాయల్ జర్నలిజం: రాష్ట్ర ప్రజలకు ఒకే నెలలో రెండు పెన్షన్లను అంటే రెండు సార్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందించిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దే అని టిడిపి సీనియర్ నాయకులు వల్ల పుల్లయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో ఒకటో తారీకు ఇవ్వాల్సిన పెన్షన్ ను 31 తేదీన అంటే ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగింది .శనివారం ఎటపాక మండలంలో భారీగా వర్షం కురిసినప్పటికీ సచివాలయం సిబ్బంది,మరియు టిడిపి నాయకులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.దాంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి సీని యర్ నాయకులు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వీరమ్మ,గన్నవరం గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వేకువ జామునే ఎమ్మెల్యే బండారు పెన్షన్ పంపిణీ

కొత్తపేటఆగస్ట్ 31 రాయల్ జర్నలిజం వర్షం సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామున 5:30 నిమిషములకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కొత్తపేట నియోజవర్గంలోని వాడపాలెం, పలివెల పొడగట్లపల్లి గ్రామాలలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పెన్షన్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ్వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, కిడ్నీ బాధితులకు ఇస్తున్న పెన్షన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకుందని ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆటంకములు ఏర్పడినను పెన్షన్ పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ చాలా సీరియస్ గా తీసుకుని పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే ఈరోజు పెన్షన్ అందించామని అన్నారు.. పేద ప్రజల పక్షాన నిలబడాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని సత్యానందరావు తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన జరుగుతుందని తెలపడానికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిలుస్తుందని ఆయన అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ఉండదు పెన్షన్ పంపిణీ సజావుగా జరగదని అప్పుడు అధికారంలో ఉన్న వైసిపి నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి ఏవేవో మాట్లాడారువాలంటీర్ల వ్యవస్థ లేకపోయినా సచివాలయం సిబ్బందితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్ పంపిణీ చేసి చూపించారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెల నుండే పెన్షన్ పెంచారని ఆయన తెలియజేశారు.ఇంటికి వెళ్లి పెన్షన్ అందించేటప్పుడు పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందాన్ని చవిచూశానని ప్రభుత్వంలో భాగస్వామ్యమై పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,త్సామా బాబు, అజ్జరపు అర్జున్, గుబ్బల మూర్తి, బదుగు సాదుబాబు, పప్పుల బుజ్జి,చవల జగన్నాథం, నల్ల రమణ, కరెడ్ల మురళి, బండారు శీను, కుడిపూడి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి సత్తిపండు, సకినాల గణపతి, మట్టా బాలు, కముజు శ్రీను, కరుపోతు ప్రసాదు, కొత్తపేట ఇంచార్జ్ మండల అధికారి మహేష్, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గవి తిమ్మరాయ స్వామి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టిన పావని విజయ్ కుమార్



(రామసముద్రం)ఆగస్టు 31 రాయల జర్నలిజం: రామసముద్రం మండలం దీన్ని పల్లె సమీపాన వెలసి ఉన్న శ్రీ గవి తిమ్మరాయ స్వామి ఆలయం నందు నాలుగవ శనివారం కావడంతో ఆవని మాజీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రాజు దాదాపు 5,000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన ఉదయాన స్వామి స్వామివారికి తలనీలలు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని రామసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు శ్రీ కవి తిమ్మరాయ స్వామి ఎంతో ప్రత్యేకత అని అందుకు ప్రతి సంవత్సరం స్వామివారిని దర్శించుకుని తమ వంతుగా అన్నదాన కార్యక్రమం చేపడుతుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవని విజయ్ కుమార్ రాజు మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు,రమేష్, మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్,జయరాజు,జావిద్ భాష,శంకరప్ప,సుధాకర, ఐ టి డి పి అశోక్, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురికి రూ.90వేలు ఆర్థిక సాయం:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం రాయచోటి, ఆగస్టు 31:శనివారం సాయంత్రం కోడూరు నియోజకవర్గానికి చెందిన ముగ్గురు మహిళలకు ఆర్థిక సాయం చేసి తన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంచి మనసును చాటుకున్నారు. కోడూరు గ్రామపంచాయతీలో స్వీపర్గా పనిచేస్తున్న లక్ష్మీదేవి, ఓబులవారిపల్లి కి చెందిన కల్పన, చిట్వేలు మండలానికి చెందిన బొంతల కుమారి లు ఈనెల 23న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నమయ్య జిల్లా పర్యటనలో తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వీరి అర్జీల గురించి రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ స్వయంగా రాయచోటికి విచ్చేసి జిల్లా కలెక్టర్ కు వివరించారు. వీరి అర్జీలకు స్పందించిన జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం, కలెక్టరేట్ నిధుల నుంచి ఆర్థిక సాయం అందించారు. కోడూరు గ్రామపంచాయతీలో స్వీపర్గా పనిచేస్తున్న లక్ష్మీదేవి, తన మనవరాలుకు లివర్ సమస్య







కారణంగా ప్రతినెలా అధిక మొత్తంలో ఖర్చు వస్తోందని, ఆర్థిక సహాయం చేయవలసిందిగా విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ ఆమెకు 50,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఓబులవారిపల్లి కి చెందిన కల్పన, తన తండ్రిని కోల్పోయానని ఆర్థిక సాయం చేయవలసిందిగా గౌరవ ఉపముఖ్యమంత్రి కి విన్నవించుకోగా దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిట్వేలు మండలానికి చెందిన బొంతల కుమారి తన కుమార్తెకు డయాబెటిస్ వ్యాధి కారణంగా ప్రతినెల అధిక మొత్తంలో ఖర్చు వస్తోందని ఆర్థిక సాయం చేయవలసిందిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని కోరగా దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ చెక్కులను జిల్లా కలెక్టర్, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతుల మీదుగా అర్జీదారులు అందుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జిల్లా కలెక్టర్ చేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం పొందిన అర్జీదారులు లక్ష్మీదేవి, కల్పన, బొంతల కుమారి తమకుచేసిన సహాయాన్ని మరిచిపోలేమని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై ఎం ఎల్ ఏ షాజహాన్ బాషా కు ఫిర్యాదు



(రామసముద్రం)ఆగస్ట్ 31 రాయల్ జర్నలిజం: మండలం లోని గుండ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు రోజుల క్రితం పాఠశాలల లోకి అక్రమంగా చొరబడి విద్యార్థులను, మహిళా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేసి వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ భాషా కి రామసముద్రం మండల ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు మదనపల్లి పట్టణానికి చెందిన విద్యార్థి సంఘ నాయకుడని చెప్పుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఉత్తన్న మరియు మరో ఇద్దరిపై ఫిర్యాదు చేయడం జరిగింది.గుండ్లపల్లి పాఠశాలలో ఎటువంటి సమస్యలు లేనప్పటికీ ఉన్నట్లు సృష్టించి మండల విద్యాశాఖ అధికారిని, విద్యార్థులను ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురిచేయడం జరిగిందన్నారు.ఎవరి అనుమతి తీసుకోకుండా విద్యార్థుల,ఉపాధ్యాయుల ఫోటోలను తీసి దౌర్జన్యానికి దిగారు. అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులకు తప్పుడు సమాచారాన్ని అందజేసినట్లు చెప్పారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు.ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పాఠశాల విద్యా కమిటీ సభ్యులు సైతం ఎమ్మెల్యేలకు తెలియజేశారు. వారు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ నిరాధారంగా జిల్లా అధికారులకు తప్పుడు సమాచారాన్ని అందజేయడంపై ఉపాధ్యాయులందరూ ఖండించారు. ఇలాంటి సంఘటనలు మండలంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ ప్రజలు,మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మండలంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదుగా పించన్లు పంపిణీ

(రామసముద్రం)ఆగస్టు 31 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం లో ఇంటింటా పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే షాజాహాన్ బాషా అవ్వ తాత లకు పెన్షన్ పంపిణీ చేశారు,టిడిపి,బిజెపి జనసేన సచివాలయ సిబ్బందితో ఉదయం నుండి మండలంలో అవ్వతాతలకు నేరుగా వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది.ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వడంజరిగిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతారన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణనంద్రాప్రదేశ్ చేస్తారన్నారు,ప్రాజెక్టు లుపూర్తి చేసి ఆంధ్రాన్ని సస్యామలం చేస్తారని పరిశ్రమలు తీసుకువచ్చి యువతకి ఉపాధి కల్పిస్తారన్నారు. అరికల,చొక్కాండ్ల పల్లె, కేసీ పల్లె, ఊలపాడు గ్రామాల్లో పెన్షన్ లబ్ది దారులకు పెన్షన్ అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న



ఎమ్మెల్యే షాజాహాన్ బాషా,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, కొండూరు నారాయణ,పెద్దిరెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,అహ్మద్ బాషా,రెడ్డెప్ప, రామా%శీ%జులు,భ్రం హానందరెడ్డి, తిప్పన్న,ప్రశాంత్ రెడ్డి,శివశంకర,రాజేష్, కోవాకృష్ణకుమార్,టేక్ పల్లె రమణ,రైస్ మిల్ వెంకటరమణరెడ్డ,రెడ్డిశేఖర్, బందెల శివ,డాక్టర్ శివకుమార్ రెడ్డి,కృష్ణ మోహన్,అల్తాఫ్ బాషా,జావేద్,నడింపల్లె రమేష్, స్కూల్ చైర్మన్ కృష్ణ ప్ప,బాలాజీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం చివరి వరం ఆంజనేయ స్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు



రాయల్ జర్నలిజం(చెన్నూరు)ఆగస్టు 31: శ్రావణమాసం చివరి శనివారం కావడంతో చెన్నూరు మండలంలో ప్రధాన ఆంజనేయ స్వామి ఆలయాలు చెన్నూరు లో ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం. చెన్నూర్ లోని శివాలయాలు ఉదయం ఆరు గంటల నుంచి భక్తులు ఆంజనేయ స్వామి వెంకటేశ్వర స్వామి శివాలయాలకు భక్తులు దర్శించుకున్నారు. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు అలంకరణ నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు మండలం బుడ్డాయిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి రోడ్డు పక్కన వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు సంకీర్తన నిర్వహించారు. చిన్న మాసపల్లి జాతీయ రహదారి ప్రక్కన వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతం నిండిపోయింది. చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో శివాలయం కు ఎదురుగా వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆంజనేయ స్వామిని దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు పెన్నా నది అవతలి ఒడ్డున ఆంజనేయ పురం గ్రామంలో వెలసిన పెన్నా ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కాజీపేట చెన్నూరు మండలాల వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనానికి అనుమతించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి( కోట్ల స్వామి) ఆలయానికి ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ప్రక్కన వెలసిన ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూరు లో ఉన్న ప్రధాన శివాలయాలు కూడా భక్తులతో పోటెత్తారు. చెన్నూరు ప్రధాన రామాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. రామాలయంలో ఉన్న రాధాకృష్ణ మందిరంలో హనుమాన్ చాలీసా కీర్తనలు నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయాలు ఎదుట సల్వా పందిర్లు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో ఉదయం నుంచి అరే రామ సంకీర్తన భజనలు నిర్వహిస్తున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



(రామసముద్రం) ఆగస్టు 31 రాయల్ జర్నలిజం : రామసముద్రం మండలం పెద్దకురుపల్లి గ్రామ పంచాయతీ జడ్పీ హైస్కూల్ నందు జన సైనికుల సత్సంగ్ ఫౌండేషన్ మరియు స్వాస్థ్య ఆసుపత్రి వారిచే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.ఈ శిబిరములో ప్రత్యేకముగా వైద్యుల సలహా మేరకు బి.పి., షుగర్ మరియు ఇ.సి.జి. పరీక్షలు ఉచితముగా చేయబడును.ఈ వైద్య శిబిరంలో పాల్గొనువారు ఖచ్చితంగా ఆధార్ కార్డు తీసుకు రావలెను.కావున అందరూ ఈ ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహిద్దాం



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం ), ఆగస్టు 31:స్థానిక మండలంలోని ఎం. డి. ఓ. ఆఫీస్ మరియు వాల్మీకిపురం పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్.ఐ. ని కలసి సెప్టెంబర్ 2 న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ని దిగ్విజయం గా జరుపడానికి అనుమతి కోసం పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బెజవాడ దినేష్ మరియు జనసైనికులు కలవడం జరిగింది.పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బెజవాడ దినేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 న డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పీలేరు నిజయోజకవర్గం నందు రక్తదాన శిబిరాలతో పాటు అన్నదాన కార్యక్రమం, మొక్కలు నాటడం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పీలేరు నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ తో పాటు వాల్మీకిపురం జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## అవ్వ తాతల ఆనందమే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యం



రాయల్ జర్నలిజం,( రాయచోటి) ఆగస్టు31:అవ్వ తాతల ఆనందమే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యమనిఅర్చన విద్యాసంస్థల అధినేత డా పి మదన మోహన్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటి మున్సిపాలిటీ లోని ఎగువ అబ్బవరంలో జరిగిన ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పండుగ ఒక రోజు ముందే వచ్చిందన్నారు.అవ్వ, తాతలకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుస్తున్నారు. పెంచిన పెన్షన్ మొత్తాలతో వృద్ధులు,వికలాంగులు,వితంతువుల కళ్ళలో సంతోషాలు రేకతించాయన్నారు.1 వ తేదీన ఆదివారం కావడంతో ముందు రోజే పెన్షన్లును అందింస్తుండడం ఒక రికార్డ్ అని ఆయన తెలిపారు.కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

### రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయల్ జర్నలిజం( రాయచోటి) ఆగస్టు 31: అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.శ్రావణమాసం 4వ శనివారం పురస్కరించుకొని రాయచోటీ పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు డిష్ మెకానిక్ గురవయ్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.ప్రముఖ ఆలయ కమిటీ సభ్యులు వాకా అన్నయ్య, అన్నదాత గురవయ్య వీరికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవికుమార్, మందపాటి కిషోర్ ,మాజీ కౌన్సిలర్ సహదేవా,బండకింద మనోహర్ , ముని,తదితరులు పాల్గొన్నారు

# ఫుల్ బాడీ చెకప్స్ అవసరమా? ఎందుకు?



అమరావతి :ఫుల్ బాడీ చెకప్స్ నిజంగా లైఫ్ సేవ్ చేస్తాయా? సెలబ్రిటీలు కూడా వీటిని ప్రమోట్ చేస్తున్నారు.. ఫ్యాన్స్ ను చేయించుకోవాలని కోరుతున్నారు. బాడీలో దాగి ఉన్న రోగాలను ముందే గుర్తించి ట్రీట్మెంట్ తీసుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్లు కూడా ఇదే పనిలో ఉంటున్నాయి. ఆఫర్లు కూడా అందిస్తున్నాయి. కానీ ఇది నిజంగా అంత ఎఫెక్టివ్ గా వర్క్ చేస్తుందా? తాజా అధ్యయనం చెప్తున్నదేంటి? తెలుసుకుందాం. లాంకాస్టర్ యూనివర్సిటీకి చెందిన ఆడమ్ టేలర్ నేతృత్వంలోని తాజా అధ్యయనం. MRI స్కాన్‌లు చాలా నివారించగల వ్యాధులను గుర్తించలేవని తెలిపింది. నిజానికి గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, హై బీపీ, మధుమేహం కారణంగా ఎక్కువ మరణాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ స్కాన్‌లు ఈ దీర్ఘకాలిక పరిస్థితులను గుర్తించలేవు. కొన్ని నిర్మాణాత్మక మార్పులను కనుగొన్నా.. చాలా లక్షణాలను సూచించలేవు. MRI స్కాన్స్ తరుచుగా ఇతర లక్షణాలను గుర్తించేందుకు తీసుకునేటప్పుడు.. అనుకోకుండా కొన్ని వ్యాధులు గుర్తించబడుతాయి. వీటిని ఇన్సిడెంటలోమాస్ అంటారు. 16000 మందిపై చేసిన అధ్యయనం MRI స్కాన్స్ ఇలాంటివి గుర్తిస్తాయని తెలిపింది. సీరియస్ ఫైండింగ్స్ విషయానికి వస్తే.. ఇవి బ్రెయిన్ 1.4%, చెస్ట్ 1.3%, అబ్డోమెన్ 1.9%గా ఉన్నాయి. ఇక ఈ టోటల్ బాడీ చెకప్ చాలా సార్లు పాజిటివ్ గా నిర్ధారించినా.. ఆ వ్యాధులు ఉండకపోవచ్చని తెలిపింది. బ్రెస్ట్ కండిషన్స్ లో వెయ్యికి 97, ప్రొస్టేట్ లో 100కు 29 ఫాల్స్ పాజిటివ్ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇక MRI ఫుల్ బాడీ స్కాన్స్ చర్మం కింద ఏం జరుగుతుందో కనిపెట్టేందుకు మాత్రమేనని.. అనవసరంగా మనీ వేస్ట్ అని అభిప్రాయపడ్డారు శాస్త్రవేత్తలు. ఫాల్స్ పాజిటివ్స్ తో ఈ పరిస్థితి మరింత అధికమని.. ఒకవేళ పాజిటివ్ చూపిస్తే అది నిజమా కాదా అని తెలుసుకునేందుకు మరిన్ని సిరీస్ ఆఫ్ టెస్టులు చేయాల్సి వస్తుందన్నారు శాస్త్రవేత్తలు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకం

హైదరాబాద్ : రాష్ట్రంలోని ఏడు వ్యవసాయ మార్కెట్? కమిటీలకు నూతన పాలక వర్గాలను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్? రావు వెల్లడించారు. ఆయా మార్కెట్? కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్లులను నియమించారు. ఈ ఏడు మార్కెట్? కమిటీలతో కలిపి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 39 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను నియమించినట్లు మంత్రి తెలిపారు. మహబూబ్ నగర్, జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్?, కామారెడ్డి జిల్లాలోని గాంధరి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీలకు నూతన పాలక వర్గాలను నియమించారు. మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్?గా బెక్కరి అనితా రెడ్డి, వైస్ చైర్ పర్సన్?గా గడుగు విజయ్ కుమార్, వెల్గటూర్? మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గుండటి గోపిక, వైస్ చైర్ పర్సన్?గా గొల్ల తిరుపతి, గాంధరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్?గా బండారి పరమేశ్వర్, వైస్ చైర్ పర్సన్?గా ఆకుల లక్ష్మణ్, సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్?గా మాలోతు సంధ్య, వైస్ చైర్ పర్సన్?గా జక్కుల రాజారెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్?గా మారెడ్డి రజిత, వైస్ చైర్ పర్సన్?గా జొన్నల రాజు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్?గా వెన్నపూసల సీతరాములు, వైస్ చైర్ పర్సన్?గా కొండపర్తి సురేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బైరు హరినాథ బాబు, వైస్ చైర్ పర్సన్?గా వనవాసం నరేందర్ రెడ్డిని నియమించారు.



# భారత్‌లో సదస్సు నిర్వహించండి



న్యూఢిల్లీ: రష్యాతో యుద్ధం ముగించడమే లక్ష్యంగా భారత్‌లో ప్రపంచదేశాల సదస్సును నిర్వహించాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమియర్ జెలెన్స్కీ కోరారు. ఈనెల 23న మోదీ ఉక్రెయిన్‌లో పర్యటించినపుడు జెలెన్స్కీ ఈ ప్రతిపాదనను ఆయన ముందుంచారని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు (నవంబరు 5) ముందే రెండో ప్రపంచ దేశాధినేతల సదస్సు జరగాలని జెలెన్స్కీ కోరుకుంటున్నారు. గ్లోబల్ సౌత్ (దక్షిణార్ధగోళ) దేశాల మద్దతును కూడగట్టాలని జూన్‌లో స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన తొలి సదస్సులో ఉక్రెయిన్ యత్నించింది. అంతర్జాతీయంగా గుర్తించిన సరిహద్దుల మేరకు ఉక్రెయిన్ సార్వభౌమత్వానికి తమ మద్దతు ఉంటుందని మోదీ 23న సంకేతాలిచ్చారు. అయితే ఉక్రెయిన్ కోరినట్లుగా సదస్సు నిర్వహించడానికి భారత్ ఇంకా సమ్మతించలేదు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధ విమరణ కోసం శాంతి ప్రక్రియలో నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని మోదీ సంకేతాలిచ్చారని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో.. ముఖ్యంగా భారత్‌లో రెండో అంతర్జాతీయ సదస్సు జరగాలని ఉక్రెయిన్ కోరుకుంటోందని జెలెన్స్కీ అధికార ప్రతినిధి తెలిపారు. శాంతి సాధన కోసం జెలెన్స్కీ 10 అంశాల ఫార్ములాను రూపొందించారు. ఉక్రెయిన్ భూభాగంలోని ఆక్రమిత ప్రాంతాలన్నింటి నుంచీ రష్యా వైదొలగాలని, ముఖాముఖి చర్చలకు ముందు ప్రపంచదేశాలు రష్యాను దూరంగా పెట్టాలని జెలెన్స్కీ కోరుతున్నారు. శాంతిచర్చల వేదికపై రష్యా ఉన్నపుడే.. ఏ ప్రయత్నమైనా ముందుకు సాగుతుందని గ్లోబల్ సౌత్ దేశాలు అంటున్నాయి. స్విట్జర్లాండ్‌లో జూన్ 15-16 తేదీల్లో జరిగిన చర్చలకు 100 పైగా దేశాలు హాజరైనప్పటికీ.. ఉక్రెయిన్ ప్రపంచ మద్దతును కూడగట్టడంలో పూర్తిగా సఫలీకృతం కాలేకపోయింది. చైనా గైర్హాజరు కాగా, భారత్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికాలు తుది ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించాయి.

# మన ఫైటర్ జెట్స్ మస్తు పవర్‌ఫుల్.. అందుకే పాకిస్తాన్‌కు మనమంటే . భయం

అమరావతి : ఇండియన్ సైన్యం మూడు విభాగాలుగా విభజించబడింది. ఒకటి ఆర్మీ, రెండు నేవీ. మూడు ఎయిర్ ఫోర్స్. త్రివిధ దళాలే మన దేశానికి రక్ష. ప్రస్తుత భారత సైన్యంలో మొత్తం సుమారు 25 లక్షల మంది ఉన్నారు. ఇందులో 12 లక్షల మంది రిజర్వ్ సైన్యం. ఈ సైన్యం అవసరమయినపుడు మాత్రమే రంగంలోకి దిగుతుంది. కొన్ని దేశాలో ఉన్న ప్రతీ యువకుడు తప్పనిసరిగా ఆర్మీలో పని చేయాలన్న నియమం, భారతదేశంలో లేదు. స్వచ్ఛందంగా ఆసక్తి గలవారు మాత్రమే ఆర్మీలో చేరవచ్చు. ఐక్యరాజ్య సమితి చేపట్టిన ఎన్నో కార్యకలాపాలలో, ముఖ్యంగా శాంతి పరిరక్షణలో భారత సైనిక దళం పాలు పంచుకుంటుంది. ఇక మన సైనిక శక్తి చూసే మన పొరుగున ఉన్న పాకిస్తాన్, చైనా మనకు భయపడుతున్నాయి. సైనిక శక్తితోపాటు మనదగ్గర శక్తివంతమైన ఆయుధాలు కూడా ఉన్నాయి. అత్యాధునికమైన ఫైటర్ జెట్‌లు ఉన్నాయి. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరంలో తరంగ్ శక్తి-2024 కార్యక్రమం ప్రారంభమైంది. భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, అమెరికా, గ్రీస్, బంగ్లాదేశ్, సింగపూర్, యుఏఈలకు చెందిన యుద్ధ విమానాలు ప్రదర్శనలో పాల్గొంటాయి. ఈ నేపథ్యంలో భారత వైమానిక దళంలోని కొన్ని ప్రత్యేక యుద్ధ విమానాల గురించి తెలుసుకుందాం..

**సుఖోయ్-30..:** భారత వైమానిక దళంలోని సుఖోయ్-30 ఎంకెఐ విమానం 3000 కి.మీ దూరం వరకు దాడి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. రెండు ఏఎల్-31 టర్బోఫ్యాన్ ఇంజిన్ల సహాయంతో 2600 కి.మీ వేగంతో గాలిలో ఎగురుతుంది. ఈ విమానం గాలిలోనే ఇంధనాన్ని నింపుకోగలదు. జెట్‌లో అనేక రకాల బాంబులు, క్షిపణులను ఉంచవచ్చు.

**మిరాజ్ 2000 :** భారతదేశంలోని అత్యుత్తమ యుద్ధ విమానాల్లో ఇది ఒకటి. ఇది ఒకేసారి 1550 కి.మీ దూరం వరకు వేగంగా ప్రయాణించగలదు. ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన ఫైటర్ జెట్‌లలో ఒకటైన ఈ విమానం నిమిషానికి 125 రౌండ్లు కాల్పులు జరపగలదు. బాలాకోట్ వైమానిక దాడిలో మిరాజ్ పాకిస్తాన్‌లోని అనేక ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.

**ఫైటర్ జెట్..:** వైమానిక దళానికి చెందిన ఈ ఫైటర్ జెట్



యుద్ధ సమయంలో శత్రు విమానాలను జామ్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది కాశ్మీర్ లోయలో అన్ని అవసరాలను కూడా తీరుస్తుంది. ఇది సుదూర ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులు, నైట్ విజన్‌తోపాటు ఎయిర్ టు ఎయిర్ ఇంధనం నింపే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

**తేజస్..:** గూఢచర్యం, నౌకల నిరోధక ఆపరేషన్ కోసం హెచ్ఏఎల్- తేజస్ ను వైమానిక దళం కోసం తయారు చేశారు. దీని బరువు 6,500 కిలోగ్రాములు. ఇది ఒకేసారి 10 లక్ష్యాలను ట్రాక్ చేయడంతో పాటు వాటిపై దాడి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. తేజస్‌కు టేకాఫ్ కోసం పెద్ద రన్‌వే కూడా అవసరం లేదు. ఈ యుద్ధ విమానం 36 వేల అడుగుల నుండి 50 వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు. నిమిషంలో 50 వేల అడుగుల ఎత్తుకు అత్యంత వేగంతో చేరుకుంటుంది. దీని వేగం గంటకు 2,222 కి.మీ. ఇది గాలి నుండి గాలిలోకి క్షిపణి దాడి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ఒకేసారి 2000 నాటికల్ మైళ్ల దూరం వరకు ఎగురుతుంది.

**గజ్వార్ జెట్..:** ఈ విమానం 36 వేల అడుగుల ఎత్తులో గంటకు 1700 కిలోమీటర్ల వేగంతో ఎగరగలదు. సముద్ర మట్టం వద్ద దీని గరిష్ట వేగం గంటకు 1350 కి.మీ. భారతదేశం వద్ద 139 జాగ్వార్ జెట్‌లు ఉన్నాయి.

# చిరుధాన్యాలను ఈ వ్యాధిగ్రస్తులు తింటే అంతే సంగతి..!

అమరావతి : ఆధునిక జీవనశైలిలో చిరుధాన్యాలు, తృణధాన్యాల గురించి పెద్దగా అవగాహన ఉండదు. కానీ ఇవి ప్రాచీన కాలం నుంచి సాగు చేస్తున్న ధాన్యాలు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇందులో ఉండే పోషకాలు అనారోగ్యసమస్యల బారిన పడకుండా సహాయపడుతాయి. అయితే చిరుధాన్యాలు అంటే ఏమిటి? వీటని ఎవరు తినవచ్చు ? ఎలాంటి వారు తినకుండా ఉండాలి అనేది మనం తెలుసుకుందాం. చిరుధాన్యాలు అంటే కొర్రలు, రాగులు, జొన్నలు, సామలు, సజ్జలు, ఊదలు, ఉలవలు, అరికెలుఉ,ఆండూ కొర్రలు, జొన్న సజ్జలు వీటిని పిలుస్తారు. ఇవి మన తాత, ముత్తాతల కాలం నుంచి సాగు అవుతున్న పంటలు. వీటిని మనం ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల డయాబెటిస్, అధిక బరువు, ఊబకాయం, గ్యాస్, మలబద్ధకం, లివర్, గుండె సమస్యలకు చెక్ పెట్టడంలో ఎంతో సహాయపడుతాయి. ప్రస్తుతకాలంలో కొంతమంది వీటని డైట్ పాన్‌లో ఒక భాగంగా తీసుకుంటున్నారు. ఇందులో బీటా కెరాటిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో ఉండే వ్యర్థపదార్థాలను, చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో ఉపయోగపడుతాయి. అలాగే రోగనిరోధక శక్తిని మెరుగపరుచుతాయి. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలి అనుకొనేవారు ప్రతిరోజు తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారు. డయాబెటిస్‌తో పాటు అధిక రక్తపోటు సమస్యలతో బాధపడేవారు రోజు ఒక కప్పు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల రక్తపోటు వల్ల కలిగే ఇతర అనారోగ్యసమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. చిరుధాన్యాల్లో ఐరన్, కాల్షియం, జింక్, ఫైటిక్ యాసిడ్ , ఖనిజలు అధికంగా ఉంటాయి. ఇవి తీవ్రమైన అనారోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. అయితే చిరుధాన్యాలు ఆరోగ్యకరమైనవి అయినప్పటికి వీటిని కొంతమంది తినడకుండా ఉండాలి. ఎవరు తినకూడదు అనేది తెలుసుకోండి.

**అలర్జీలు ఉన్నవారు:** కొంతమంది వ్యక్తులకు చిరుధాన్యాల పట్ల అలర్జీ ఉండవచ్చు. ఈ అలర్జీ గుర్తింపు లక్షణాలు చర్మం దురద, ఉబ్బసం, జీర్ణశయ సమస్యలు మొదలైనవి.

**సెలియాక్ వ్యాధి ఉన్నవారు:** సెలియాక్ వ్యాధి ఉన్నవారు గోధుమలు, బార్లీ వంటి గ్లూటెన్ ఉన్న ఆహారాలను తినకూడదు. కొన్ని చిరుధాన్యాలలో గ్లూటెన్ ఉండవచ్చు కాబట్టి వారు జాగ్రత్తగా ఉండాలి.

**జీర్ణశయ సమస్యలు ఉన్నవారు:** కొంతమంది వ్యక్తులకు చిరుధాన్యాలు జీర్ణం కావడం కష్టంగా ఉండవచ్చు. ఇది వాయువు, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలకు దారితీస్తుంది.

**హైపర్ థైరాయిడిజం:** హైపర్ థైరాయిడిజం ఉన్నవారు చిరుధాన్యాలను తీసుకోకపోవడం మంచిది. ఒకవేళ తినాలనిపించినా అతి తక్కువగా తీసుకోవడం మంచిది. దీని వల్ల యాంటీ థైరాయిడ్ లక్షణాలు పెరుగుతాయి.

**డాక్టర్ సలహా:** ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే, చిరుధాన్యాలను తినడం గురించి మీ డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# రైతన్నలకు భారీ ఊరట



అనంతపురం(వ్యవసాయం) : గత వైకాపా ప్రభుత్వంలో బిందు సేద్యం పరికరాలను రైతులకు ఇవ్వకుండా మోసం చేసింది. అరకొరగా సరఫరా చేసింది. అయితే కంపెనీ ప్రతినిధులకు బకాయిలు చెల్లించకుండా ఆపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూక్ష్మ సాగునీటి పథకానికి పెద్దపీట వేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నేరవేర్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లాకు అత్యధికంగా 67,500 హెక్టార్ల లక్ష్యం కేటాయించింది. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల్లో రైతులు పేర్లు నమోదు ప్రక్రియ వేగంగా సాగుతోంది. 2015-16లో ఎన్డీయే ప్రభుత్వం హయాంలో అమలు చేసిన పాత నిబంధనల ప్రకారం రాయితీలు వర్తించనుంది. తాజాగా జిల్లా సూక్ష్మ సాగునీటి పథకం అధికారులకు ఈ మేరకు మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కరవు జిల్లా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### లక్ష్యం 67,500 హెక్టార్లు

అనంతపురం జిల్లాలో 37,500 హెక్టార్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 30 వేల హెక్టార్లు లక్ష్యాన్ని నిర్దేశించారు. 26 కంపెనీలకు పరికరాలు సరఫరా బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి జిల్లాలోని 61 మండలాల్లో మండలాల్లో రైతుల పేర్లు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే మొత్తం 57,429 మంది రైతులు 79,105 హెక్టార్లకు రాయితీ పరికరాలు కావాలని రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు.

### రాయితీ ఎలాగంటే..

ఈ ఏడాది రైతులకు రాయితీతో బిందుసేద్యం పరికరాలు మంజూరు చేశారు. 2015-16 ఏడాదిలోని ఎన్డీయే ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పాత నిబంధనలు ప్రకారం రాయితీలు వర్తింపజేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదెకరాల వరకు వంద శాతం రాయితీ రూ.లక్ష రాయితీ, 5-10 ఎకరాల వరకు 90 శాతం రాయితీ రూ.లక్ష వరకు, పదెకరాలు పైబడిన రైతులకు 50 శాతం రాయితీ రూ.2 లక్షల వరకు చొప్పున రాయితీలు ఇవ్వనున్నారు. తుంపర సేద్యం పరికరాలకు 1-5 ఎకరాల వరకు 55 శాతం, 5-12.50 ఎకరాల వరకు 45 శాతం రాయితీ వర్తించనుంది.

### త్వరలో పరికరాల పంపిణీ

ఉమ్మడి అనంతపురం కరవు జిల్లాకు బిందుసేద్యం ఒక వరం. జిల్లాలో రాయితీ పరికరాల కోసం రైతుసేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. రైతుల నుంచి మంచి స్పందన ఉంది. ఇంకా అర్హులైన రైతులు ఎవరైనా ఉంటే పేర్లు నమోదు చేసుకోండి. ప్రభుత్వ అనుమతి రాగానే రైతు వాటా చెల్లిస్తే.. త్వరలోనే రాయితీ పరికరాలు పంపిణీకి చర్యలు తీసుకుంటాం. రైతులంతా రాయితీ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి.

# కేసు నమోదయ్యేవరకు హత్యాచారం విషయం తెలియదు: సందీప్ ఘోష్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో విచారణ చేస్తోన్న సీబీఐ.ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌కు లై-డిటెక్టర్ పరీక్ష నిర్వహించింది. అయితే ఇందులో అతడు వైద్యురాలు మృతిచెందిన విషయం తనకు ఆగస్టు 9న ఉదయం 10.20 గంటల సమయంలో తెలిసిందని పేర్కొన్నారు. హాస్పటల్‌లోని ప్రొఫెసర్ సుమిత్ రాయ్ తపదర్ తనకు ఉదయం 10 గంటలకు ఫోన్ చేశాడని, ఆ సమయంలో స్నానం చేస్తుండటంతో మాట్లాడలేకపోయానని సందీప్ ఘోష్ తెలిపాడు. మిస్ కాల్ ఉండటం చూసి 10.20 గంటల సమయంలో తిరిగి అతడికి కాల్ చేస్తే ఈ విషయం గురించి చెప్పారని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో ఏ వస్తువులను ముట్టుకోవద్దని, ఎవరినీ లోపలికి అనుమతించవద్దని వారికి చెప్పి, 11 గంటలకు ఆసుపత్రికి చేరుకున్నానని, అప్పటికే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అయితే మృతురాలి తల్లిదండ్రులకు ఆమె ఆత్మహత్య చేసుకుందని ఆసుపత్రి వర్గాలు ఎందుకు చెప్పాయి? ఎవరు ఆవిధంగా చెప్పించారు? అనే కోణంలో సీబీఐ దర్యాప్తు కొనసాగిస్తోంది. తాము ఘటనా స్థలానికి చేరుకున్న సమయానికి ఘోష్ ఎందుకు రాలేదన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించగా..అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులకు, ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు సీబీఐ కార్యాలయంలో పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నాయి. అయితే, నిందితులు ఏం చెప్పారన్న వివరాలను మాత్రం అధికారులు గోప్యంగా ఉంచారు. మరికొంతమందికి కూడా ఈ టెస్ట్ చేసే అవకాశం ఉంది.

### మద్యం మత్తులో నిరసనకారులపైకి దూసుకొచ్చిన మరో వాలంటీర్...

వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఆర్జీ కర్ వైద్య కళాశాల ఎదుట జూనియర్ డాక్టర్ల నిరసన కొనసాగుతోంది. ఈనేపథ్యంలో ఓ సివిల్ వాలంటీర్ మద్యం మత్తులో నిరసన ప్రదేశంలోకి బైక్‌తో వేగంగా దూసుకొచ్చినట్లుగా విద్యార్థులు పేర్కొన్నారు. కోల్‌కతా పోలీసు స్టిక్కర్ ఉన్న బండిపై వేగంగా వచ్చి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడని విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు అతడిని అరెస్ట్ చేశారు.

# భారత్‌కే కాదు.. చైనాతో ఇతర దేశాలకు కూడా సమస్యే..



అమరావతి : చైనాపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాట్ కామెంట్స్ చేశారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు చైనా నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నాయని చెప్పుకొచ్చారు. వాటితో పోలిస్తే భారత్‌కు ఉన్న సమస్య ఇంకాస్త ఎక్కువన్నారు. "సరిహద్దు వివాదం కారణంగా చైనాతో మనకు ముప్పు కొనసాగుతుంది అన్నారు. ప్రపంచంలో ఏమూలకు వెళ్లినా ఆ దేశం గురించి చర్చించుకుంటూనే ఉంటారని ఆయన అన్నారు. యూరప్ వెళితే చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయ భద్రత ముప్పు గురించి తెలియజేస్తున్నారు.. అమెరికా వెళ్లినా ఇదే ఇష్యూ.. కాబట్టి చైనాతో భారత్‌కు మాత్రమే సమస్య అని భావించకూడదని జై శంకర్ అన్నారు. ఇక, దశాబ్దాల క్రితం ప్రపంచ దేశాలు చైనా సమస్యను పెద్దగా పట్టించుకోలేదని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. ఇప్పుడు అదే పెద్ద సమస్యగా మారిపోయింది.. ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు డ్రాగన్ కంట్రీతో మనకున్న సమస్యను మరింత తీవ్రంగా పరిగణించాలి.. మరీ ముఖ్యంగా చైనాతో సరిహద్దు పంచుకుంటున్నందున భారత్ లాంటి దేశాలు అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.. డ్రాగన్ కంట్రీ దేశం నుంచి పెట్టుబడుల గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ.. చైనా నుంచి పెట్టుబడులు ఆహ్వానించకూడదని గానీ, ఆ దేశంతో వాణిజ్య సంబంధాలు పెట్టుకోవొద్దు అని గానీ ప్రభుత్వం అనుకోవడం లేదన్నారు. అక్కడి నుంచి వచ్చే పెట్టుబడుల విషయంలో నిశిత పరిశీలన చాలా అవసరం.. కేవలం చైనా నుంచి వచ్చే పెట్టుబడులు మాత్రమే కాదు.. ఏ పెట్టుబడుల విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించాల్సిన అవకాశం ఉందని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# బ్రహ్మోత్సవాలకు ముందే బంఫర్ ఆఫర్ ఇచ్చిన చంద్రబాబు, వైసీపీతో ఉన్న వాళ్లకు చెక్

అమరావతి :గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చెప్పినట్లు తల ఊపుతూ పనిచేసిన పోలీసు అధికారులపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే.అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంలోనే ఆ పార్టీ నాయకులకు సహకరించకుండా ప్రజల కోసం పని చేసిన పోలీసులు, పోలీసు అధికారులకు ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పదోన్నతలు కల్పిస్తోంది.గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులతో కలిసి కుమ్మక్కు అయిన పోలీస్ అధికారులపై ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంది. తిరుపతి జిల్లాలోని ముగ్గురు పోలీసు అధికారులకి ప్రమోషన్లు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం వారిని వేరే విభాగాలకు బదిలీ చేసింది. ఇదే సమయంలో ఏఎస్పీకి ప్రమోషన్ ఇచ్చి ఆయన్ని వేరే విభాగానికి బదిలీ చేశారు.ఇంటిలిజెన్స్ డీఎస్పీ అటాచ్మెంట్ తిరుపతి పీటీసీ కార్యాలయంలో పనిచేస్తున్న రామకృష్ణకు ఏఎస్పీగా ప్రమోషన్ ఇచ్చి తిరుమల శాంతి భద్రతల విభాగం ఏఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. తిరుపతి సమీపంలోని రేణిగుంట డీఎస్పీగా పనిచేస్తున్న వెంకటాద్రికి అదనపు ఎస్పీగా ప్రమోషన్ ఇచ్చి డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చెయ్యాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సీఐడీ డీఎస్పీగా పనిచేస్తున్న రవి మనోహరాచారిని తిరుపతి శాంతి భద్రతల విభాగం ఎస్పీగా నియమించారు.తిరుపతి శాంతి భద్రతల విభాగం ఏఎస్పీగా పనిచేస్తున్న నాగభూషణరావును తిరుపతి క్రైమ్ బ్రాంచ్ ఎస్పీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో పలువురు పోలీసు అధికారులను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చెయ్యాలని, కొందరు పోలీసులను ఆయా జిల్లాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకుల ఆదేశాలతో ఇతర పార్టీ నాయకులపట్ల తోక తిప్పిన పోలీసు అధికారులకి ఇప్పుడు ఆతోక కట్ చేయడానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని సమాచారం. తిరుమల బ్రహ్మోత్సవాలకు సమయం దగ్గర పడుతున్న సమయంలో తిరుపతి జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులకు చంద్రబాబు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

# మందుబాబులకు షాక్... ఏపీలో మద్యం షాపుల బంద్?



అమరావతి : ఏపీలో గత ఐదు సంవత్సరాలుగా అభాసుపాలైన మద్యం విధానంలో మార్పులు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా పలు రాష్ట్రాల్లో ఉన్న మద్యం విధానాన్ని ఎక్సైజ్ అధికారులు అధ్యయనం చేసి ఒక నివేదికను రూపొందించారు.తెలంగాణ తరహా మద్యం విధానమైతే మంచిదని భావించి దాన్నే అమలు చేయబోతున్నారు. అక్టోబరు నుంచి మద్యం రిటైల్ షాపులను ప్రయివేటు వ్యక్తులద్వారా నిర్వహింపచేస్తారు. దీనికోసం టెండరు ప్రక్రియ నడుస్తుంది. త్వరలోనే విధివిధానాలను ఖరారు చేయబోతున్నారు.

**తమకు అన్యాయం చేయవద్దు**

ప్రస్తుతం ఉన్న మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ఇందులో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఎంపికైన ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రయివేటు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయిస్తే వీరికి ఉద్యోగాలు ఉండవని ప్రచారం నడుస్తోంది. అక్టోబరు నెల నుంచి కొత్త మద్యం షాపులు వస్తున్నాయని, పూర్తిగా ప్రయివేటు పరం చేస్తామని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న తమకు అన్యాయం చేయవద్దని ఉద్యోగులు వేడుకుంటున్నారు.

**జిల్లా ఎంపిక కమిటీ నియమించింది**

గత ప్రభుత్వం పత్రికలద్వారా ప్రకటనలిచ్చి జిల్లా సెలక్షన్ కమిటీద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి తమను నియమించాయని, ఇప్పటికీ కనీస వేతనం ఇవ్వడంలేదని, పీఎఫ్, ఈఎస్ఐతోపాటు ఓటీలను కూడా ఏజెన్సీలు తినేశాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తాము కూడా మద్దతు తెలిపామని, ప్రస్తుతం ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న 18వేల మందిని రోడ్డున పడవేయవద్దని కోరుతున్నారు.ప్రభుత్వం తమకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని, లేదంటే ఏపి బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చేనెల నాలుగో తేదీ నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఏడోతేదీన ప్రభుత్వ మద్యం దుకాణాల బంద్ కు పిలుపునిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు.

# ఇండియాకు మరో అద్భుత రైలు తీసుకువచ్చిన నరేంద్రమోడీ



అమరావతి : మనదేశంలో నడిచే అన్ని రైళ్లు దాదాపుగా విద్యుత్తుతో నడుస్తున్నాయి. విద్యుత్తు సదుపాయం లేనిచోట్ల డీజిల్ ఇంజన్లతో నడుస్తున్నాయి. వీటికి ముందు మన రైళ్లు బొగ్గుతో నడిచేవి.మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలను అందిపుచ్చుకుంటూ రైళ్లు కూడా ఆధునికంగా రూపాంతరం చెందాయి. శతాబ్ధి ఎక్స్ ప్రెస్, రాజధాని ఎక్స్ ప్రెస్, గరీబ్ రథ్ రైళ్లతోపాటు సెమీ హైస్పీడ్ రైళ్లైన వందేభారత్ రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. మరో ఏడాదిలో బుల్లెట్ రైలు పట్టాలెక్కబోతోంది. వీటికితోడుగా భారతీయ రైల్వే హైడ్రోజన్ రైలును తీసుకువస్తోంది.

**అన్ని పరీక్షలు విజయవంతం**

భారత్ లో తొలి హైడ్రోజన్ రైలుకు సంబంధించి అన్ని పరీక్షలు విజయవంతమయ్యాయి. రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ దీన్ని రూపొందించింది. హైడ్రోజన్ ఇందనంతోపాటు బ్యాటరీ వ్యవస్థల పనితీరు అద్భుతంగా ఉన్నట్లు రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ మధ్య ప్రయోగాత్మకంగా నడిపించి చూశారు. సైకిల్ సిమ్యులేషన్ సరిపోల్చడానికి నిర్వహించిన పరీక్ష కూడా విజయవంతమైంది. పర్యావరణాన్ని కాపాడుతూ రైల్వే అభివృద్ధిలో భవిష్యత్తులో హైడ్రోజన్ రైలు కీలక పాత్ర పోషించబోతోందని అధికారులు చెబుతున్నారు.

**ఏడాది చివరలో పట్టాలెక్కుతోంది**

హెరిటేజ్ ఫర్ హెరిటేజ్ కార్యక్రమం కింద 35 హైడ్రోజన్ రైళ్లను తీసుకువస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ప్రకటన చేశారు. ఒక్కో రైలుకు రూ.80 కోట్లు కేటాయించగా, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.70 కోట్లు కేటాయించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, జీరో కార్బన్ ఉద్గార లక్ష్యాలకు మద్దతుగా ఈ రైళ్లను రూపొందిస్తున్నారు. హైడ్రోజన్, ఆక్సిజన్ సంయోగంవల్ల రైలు ఇంజన్ పనిచేయడానికి అవసరమైన విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. హైడ్రోజన్ అనేది స్థిరమైన ఇంధనం. కేవలం ఎనిమిది బోగీలతో ఈ రైలు నడవనుంది. ఈ ఏడాది చివరకు పట్టాలెక్కబోతోంది.

# పవన్ కల్యాణ్ కు షాక్ ఇచ్చిన అధికారులు, పిఠాపురంలో పంచ్, డీసీఎం డిసైడ్ చేస్తారా?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురం మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. కాకినాడ జిల్లాలోని పిఠాపురం పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో ఇద్దరు సీనియర్ అధికారులు ఒకరి మీద ఒకరు పరస్పరం దాడులు చేసుకోవడానికి ప్రయత్నించడం కలకలం రేపింది.అందరూ చూస్తుండగానే ఆ ఇద్దరు అధికారులు బాహాబాహికి దిగడంతో అందరూ షాక్ అయ్యారు.

**జ్యోతి చేతికి వైసీపీ లీడర్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఫోన్ కాల్ డేటా, హైకోర్టులో పిటిషన్**

కౌన్సిల్ సమావేశంలోనే ఇలాంటి సంఘటన జరగడంతో సాటి అధికారులు, మునిసిపల్ ఉద్యోగులు, పిఠాపురం కౌన్సిల్ సభ్యులు బిత్తర పోయారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన విషయం తెలిసిందే. పిఠాపురం నుండి ఎమ్మెల్యే అయిన పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కూడా అయ్యారు. పవన్ కళ్యాణ్ దెబ్బతో పిఠాపురం పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో పిఠాపురం పురపాలక సంఘం డీఈ భవాని శంకర్ ఆయన వ్యక్తిగత విషయాలపై చాలా రోజుల పాటు సెలవుపై వెళ్లారు. పిఠాపురం పురపాలక సంఘం కమిషనర్ గా కనకారావు బాధ్యతల్లో కొనసాగిస్తున్నారు. కొంతకాలంగా కమిషనర్ కనకారావు, డీఈ భవాని శంకర్ ల మధ్య విభేదాలు వచ్చాయి. ఇద్దరి మధ్య ఈ విభేదాలు ఇంకా కొనసాగుతున్నాయి. డీఈ భవాని శంకర్ కార్యాలయంలో ఉండగానే కమిషనర్ కనకారావు ఈఈతో సంతకాలు చేయించుకోవడంతో వీరి మధ్య వివాదాలు, విభేదాలు ఇంకా ఎక్కువ అయ్యాయి.

**ఫించన్లు పంపిణీ, వైసీపీ నాయకుల పరువు తీసేసిన లీడర్, పంచాయితీలో రూ 10 లేదు**

ఇదే విషయంలో కొంతకాలంగా ఇద్దరి మధ్య మాటలు యుద్ధం జరుగుతోంది. శనివారం పిఠాపురం పురపాలక సంఘం సమావేశానికి కమిషనర్ కనకారావు, డీఈ భవాని శంకర్ హాజరైనారు. కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో ఓ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ సమయంలో సహనం కోల్పోయిన కమిషనర్ కనకారావు, డీఈ భవాని శంకర్ పురుష పదజాలంతో ఒకరిని ఒకరు దూషించుకున్నారు.ఆ తరువాత ఇద్దరూ సహనం కోల్పోయి ఒకరి మీద ఒకరు చెయ్యి చేసుకోవడానికి ప్రయత్నించారు. అప్పటికే షాక్ కు గురైన పిఠాపురం కౌన్సిల్ సభ్యులు, పురపాలక సంఘం ఉద్యోగులు ఇద్దరిని అక్కడ నుండి బయటకు పిలుచుకుని వెళ్లారు. పిఠాపురం పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో ఈ సంఘటన జరగడంతో ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పుతిన్‌కు ఐసీసీ అరెస్టు వారెంట్.. అక్కడ అదుపులోకి తీసుకుంటారా?



మాస్కో: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాల(%ఝొతీ జతీఱవఎం%)కు బాధ్యుడిగా పేర్కొంటూ ఈమేరకు వారెంట్ జారీ చేసినట్లు ఐసీసీ స్పష్టంచేసింది.అయితే రెండో ప్రపంచయుద్ధం జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 2న పుతిన్ మంగోలియా వెళ్లనున్నారు. అయితే పుతిన్‌ను ఐసీసీకి తరలించాలని మంగోలియా అధికారులను ఉక్రెయిన్ కోరినట్లు సమాచారం. అంతేకాకుండా ఐసీసీలో మంగోలియా సభ్యదేశంగా ఉండటంతో పుతిన్ అక్కడికి వెళ్లినప్పుడు ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.పుతిన్ అరెస్ట్‌పై గత ఏడాది పలు వార్తలు వచ్చాయి. అయితే రష్యాలో ఉన్నంతవరకు.. పుతిన్‌కు అరెస్టు భయం లేదని, ఒకవేళ రష్యాను వీడితే మాత్రం ఆయన్ను అదుపులోకి తీసుకోవచ్చని పలు నివేదికలు వెల్లడించాయి. అయితే, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో.. పుతిన్‌పై దాదాపు అన్ని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో ఆయన ఇతర దేశాలకు వెళ్లడం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో పుతిన్ మంగోలియాను సందర్శిస్తుండటం ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ అనుమానాలపై క్రెమ్లిన్ స్పందించింది. పుతిన్ అరెస్టు వారెంట్‌పై చింతించాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమ్రితి పెస్కోవ్ పేర్కొన్నారు. మంగోలియాతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని ధీమా వ్యక్తంచేశారు.కాగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల రష్యాలో పర్యటనకు వెళ్లారు. అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమై ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం గురించి మాట్లాడుతూ శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి-స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు. "యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవు. చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలు" అని ఈసందర్భంగా ఆయన పుతిన్‌కు సూచించినట్లు సమాచారం.

# గగన్ పహాడ్‌లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు..



హైదరాబాద్ : హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడ్రా) అక్రమ కూల్చివేతలను కొనసాగిస్తోంది. ఈరోజు (శనివారం) గగన్ పహాడ్ లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు హైడ్రా అధికారులు. తెల్లవారుజాము నుంచి అప్పా లేక్ ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను భారీ బందోబస్తు మధ్య కూల్చివేస్తున్నారు. అక్రమ కట్టడాలను కూల్చివేసే ప్రదేశంలోకి మరెవరూ రాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను బుల్‌డోజర్‌లతో నేలమట్టం చేస్తున్నారు. అప్ప చెరువు మొత్తం విస్తీర్ణం 35 ఎకరాలు. 3.5 ఎకరాలు ఆక్రమించుకుని గోడౌన్లు నిర్మించుకున్నారని హైడ్రా అధికారులు సమాచారం. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలను తొలగించాలని బిల్డర్లను ముందుగానే హెచ్చరించినా.. వారి నుంచి కదలిక రాకపోవడంతో హైడ్రామా రంగంలోకి దిగింది. అయితే అయితే కూలుస్థున్న గౌడన్ లు స్థానిక మైలార్దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి వే అని స్థానికంగా తెలుస్తోంది. కాసేపటి క్రితం తోకల శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కూలుస్తున్న గౌడపై శ్రీనివాస్ రెడ్డి ఏలాంటి స్పందన లేకపోవడం విశేషం.నేడు ఇరిగేషన్ అధికారుల సమాచారం ప్రకారం 3.5 ఎకరాలు మాత్రమే కబ్జా కు గురైనట్లు తెలుస్తోంది.. కానీ 2014 లోనే 4 ఎకరాలు.. 2020 వరకు 6.8 ఎకరాలు అప్పా చెరువు ఎఫ్టీఎల్ స్థలం కబ్జా జరిగిందంటూ స్థానికంగా మరో సమాచారం.. మొత్తం 13 నిర్మాణాలను గుర్తించిన హైడ్రా అధికారులు. ఇప్పటివరకు రెండు నిర్మాణాలు కూల్చి వేసిన హైడ్రా అధికారులు. వర్షం పడుతున్నా కూడా ఆగని కూల్చివేతలు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కాల్వలు, కుంటల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా అక్రమార్కుల గుండెల్లో పరుగులు పెడుతోంది. బఫర్ జోన్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలు, పెద్ద భవనాలను ఎక్కడికక్కడ ఎఫ్‌టీఎల్ ధ్వంసం చేస్తోంది. ఇందులో భాగంగా హీరో నాగార్జు ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా కూల్చేసిన సంగతి తెలిసిందే.

# వైసీపీలో సంక్షోభం...జగన్ సంచలన నిర్ణయం ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పార్టీ పరిస్థితి... అటు ఇటుగా ఉంది. ఏపీలో జగన్మోహన్ రెడ్డి పార్టీ ఓడిపోవడంతో... అందులో ఉన్న నేతలందరూ పార్టీకి రాజీనామా చేస్తున్నారు.అవకాశాలు ఇచ్చిన పార్టీలకు జంప్ అయ్యేందుకు కొంతమంది రంగం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే చాలామంది.. నేతలు వైసీపీని వీడి బయటికి వెళ్లారు. తాజాగా రాజ్యసభ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు ఇద్దరు తమ పదవులకు రాజీనామా చేశారు.అదే సమయంలో వైసీపీ పార్టీకి కూడా రాజీనామా చేశారు. అంతేకాదు.. వీరి ఎపిసోడ్ ముగియకముందే ఇద్దరు ఎమ్మెల్సీలు కూడా జగన్మోహన్ రెడ్డికి షాక్ ఇచ్చారు. పార్టీలో ఇంత సంక్షోభం ఉన్న నేపథ్యంలో.. బాలీవుడ్ హీరోయిన్ వివాదం వైసీపీ మెడకే చుట్టుకుంది. కుక్కల విద్యాసాగర్ అనే వైసీపీ నేత కారణంగా... బాలీవుడ్ ఇష్యూ మొత్తం జగన్ మోహన్ రెడ్డి పార్టీ పైకి వచ్చింది. ప్రస్తుతం విద్యాసాగర్ వైసీపీలో లేకపోయినా గతంలో ఉన్నాడని తెలుగుదేశం ఆరోపణలు చేస్తుంది.ఇక లేటెస్ట్ గా గుడివాడలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో సీక్రెట్ కెమెరాలు పెట్టి... బాలికల 300 వీడియోలు తీశాడు ఓ విద్యార్థి. ఈ సంఘటన కూడా ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. అయితే ఇలాంటి నేపథ్యంలో ఏపీ ప్రజలకు ప్రతిపక్ష నేతగా అండగా ఉండాల్సిన జగన్ మోహన్ రెడ్డి... లండన్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఏపీ ప్రజలను ఓదార్చాల్సింది పోయి... విదేశీ టూర్లకు వెళ్తున్నారు జగన్మోహన్ రెడ్డి.సెప్టెంబర్ మూడవ తేదీ నుంచి 25వ తేదీ వరకు అంటే దాదాపు 20 రోజులకు పైగా విదేశీ టూర్కె పరిమితం కానున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పటికే కోటి నుండి కూడా జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతులు వచ్చాయి. సెప్టెంబర్ మూడవ తేదీన ఫ్లైట్ కూడా ఎక్కదున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే వైసీపీ పార్టీ సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణమని... కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

# సీక్రెట్ కెమెరాలు పెట్టి.. ప్రైవేట్ వీడియోలు చిత్రీకరించారు! రాధిక సంచలన వ్యాఖ్యలు



అమరావతి : మలయాళ చిత్ర పరిశ్రమలో నటీమణులపై వేధింపుల గురించి 'జస్టిస్ హేమ కమిటీ' ఇచ్చిన రిపోర్ట్ దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.హేమ కమిటీ రిపోర్ట్ అనంతరం ఎందరో నటీమణులు తమకు ఎదురైన చేదు అనుభవాలను తెలిపారు. ఈ క్రమంలో సీనియర్ నటి, ఒకప్పటి స్టార్ హీరోయిన్ రాధిక శరత్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం మలయాళ చిత్ర పరిశ్రమలోనే కాదు.. చాలా ఇండస్ట్రీల్లో ఇలాంటి పరిస్థితులే ఉన్నాయన్నారు. నటీమణుల కారవాన్‌లలో కొందరు సీక్రెట్ కెమెరాలు పెట్టి ప్రైవేట్ వీడియోలు చిత్రీకరించిన సందర్భాలు కూడా ఉన్నాయని రాధిక పేర్కొన్నారు.ఓ జాతీయ మీడియాతో రాధిక శరత్‌కుమార్ మాట్లాడుతూ '46 ఏళ్ల నుంచి నేను సినీ ఇండస్ట్రీలో ఉన్నా. మలయాళ చిత్ర పరిశ్రమలోనే కాకుండా అన్నిచోట్లా ఇదేవిధమైన సమస్యలు మహిళలకు ఎదురవుతున్నాయి. ఇది చాలా దురదృష్టకరం. ఒక సినిమా షూటింగ్ కోసం కేరళ వెళ్లాను. నా షాట్ ముగించుకుని వెళ్తుండగా సెట్‌లో కొంతమంది మగవారు ఒకదగ్గర కూర్చొని ఫోన్‌లో ఏదో చూస్తూ నవ్వుకుంటున్నారు. వారు ఏదో వీడియో చూస్తున్నారని నాకు అర్థమైంది. నేను సిబ్బందిని పిలిచి.. వారు ఏం చూస్తున్నారని అడిగాను. కారవాన్‌లలో సీక్రెట్ కెమెరాలు పెట్టి మహిళల ప్రైవేటు వీడియోలు చిత్రీకరించి ఫోన్‌లో చూస్తున్నారని చెప్పాడు. మీరు ఆర్టిస్ట్ పేరును టైప్ చేస్తే వీడియో వస్తుందని చెప్పాడు' అని తెలిపారు.'మనం పైకి చూస్తూ ఉమ్మి వేస్తే.. అది మన ముఖం మీదే పడుతుంది. కాబట్టి నేను వారి పేర్లు చెప్పాలనుకోవడం లేదు. సీక్రెట్ కెమెరాల గురించి చిత్ర బృందానికి ఫిర్యాదు చేశా. కారవాన్‌లో కెమెరాలు పెడితే తగిన బుద్ధి చెబుతానని టీమ్‌కు వార్నింగ్ ఇచ్చా. ఆ సంఘటన జరిగిన తర్వాత ఇతర నటీమణులకు రహస్య కెమెరాల గురించి చెప్పి జాగ్రత్తగా ఉండండని సూచించా. ఆ ఘటన తర్వాత నాకు కారవాన్ ఉపయోగించాలంటే భయం వేసేది. దుస్తులు మార్చుకోవడానికి, రెస్ట్ తీసుకోవడానికి, భోజనం చేయడానికి..

# టీ కాంగ్రెస్ కొత్త ఇంఛార్జ్ గా మాజీ సీఎం - పీసీసీ చీఫ్ ఫైనల్..!

హైదరాబాద్ : తెలంగాణ పార్టీ వ్యవహారాల పై ఏఐసీసీ కీలక మార్పులకు సిద్దమైంది. కొత్త పీసీసీ చీఫ్ తో పాటుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ ను నియమించనుంది. ఇప్పటికే ఈ హోదాల్లో నియమించే వారి పేర్లను ఖరారు చేసిది.అధికారిక ప్రకటనే మిగిలి ఉంది. అదే సమయంలో మూడు రాష్ట్రాలకు కొత్త ఇంఛార్జ్ లను నియమించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అనేక చర్చల తరువాత టీపీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన నేతకే పగ్గాలు అప్పగించాలని డిసైడ్ అయింది.తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పదవుల కసరత్తు హైకమాండ్ పూర్తి చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాలకు కొత్త కార్యదర్శులను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా రాష్ట్ర పార్టీ ఇంఛార్జ్ లు.. పీసీసీ చీఫ్ ల నియామకం పైన ఫైనల్ నిర్ణయానికి వచ్చింది. మూడు రాష్ట్రాలను పీసీసీ చీఫ్‌లను ప్రకటించనున్న ఏఐసీసీ వారికి ఇప్పటికే సమాచారం ఇచ్చింది. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయం మూడు రాష్ట్రాలకు కొత్త పీసీసీ అధ్యక్షుల ప్రకటన చేసేందుకు రంగం సిద్దం అయింది.ముందు నుంచి అంచనా వేస్తున్నట్లుగానే తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు సమాచారం. అదే విధంగా పశ్చిమ బెంగాల్ పీసీసీ చీఫ్‌గా దీపాదాస్ మున్షీని ఖరారు చేసారు. ఇక, కేరళ పీసీసీ అధ్యక్షుడుగా కేసీ వేణుగోపాల్ ను నియమించారు. కేసీ వేణుగోపాల్ స్థానంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా అశోక్ గెహ్లాట్ ను నియమిస్తూ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇక, ప్రస్తుత తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్ ఘడ్ మాజీ సీఎం భూపేష్ బగెల్ ను నియమించాలని డిసైడ్ అయ్యారు.బీసీ వర్గానికి చెందిన ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్...ఎమ్మెల్సీగా ఉన్న బొమ్మ మహేష్ గౌడ్ పేరు టీపీసీసీ అధ్యక్షుడిగా ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ లోకి వచ్చిన సమయం నుంచి పీసీసీ అధ్యక్షుడుగా..సీఎం అయిన సమయంలోనూ మహేష్ పూర్తి మద్దతుగా నిలిచారు. ఏఐసీసీ నిర్ణయం తాన ఛాయిస్ చెప్పినా...పార్టీ నాయకత్వం పీసీసీ అధ్యక్షుడి నియామకంలో తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని రేవంత్ స్పష్టం చేసారు. ఇక..మహేష్ కుమార్ గౌడ్ పేరు ప్రకటన లాంఛనంగానే కనిపిస్తోంది.

# వైసీపీ మీద కోపం వైఎస్సార్ మీద చూపొద్దు-చంద్రబాబును కోరిన షర్మిల..!



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాస్త కలుపుగోలుగా ఉంటున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇప్పుడు క్రమంగా దూకుడు పెంచుతున్నారు. ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు.ఇదే క్రమంలో ఓ కీలక అంశంపై సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఆమెకు మంటపుట్టించింది. దీంతో ఆమె చంద్రబాబును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో పోలుస్తూ ఇవాళ ట్వీట్ చేశారు. ఇందులో చంద్రబాబు జగన్ ను ఫాలో అవుతున్నట్లు ఉందన్నారు.వైద్య,విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి అప్పట్లో జగన్ పెద్ద తప్పు చేస్తే.. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే బాటలో నడుస్తున్నారని పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు,ఆసుపత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు తొలగించడాన్ని షర్మిల తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ దీన్ని ప్రతీకార చర్యగా భావిస్తోందన్నారు.ఎన్టీఆర్ అయినా వైఎస్సార్ అయినా ఉమ్మడి ఏపీలో అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనన్నారు. అలాగే పాలనలో తమదైన ముద్ర వేసినవాళ్లే అని షర్మిల తెలిపారు.ఎన్టీఆర్, వైఎస్సార్ ను రాజకీయాలకు అతీతంగా చూడాలి తప్ప నీచ రాజకీయాలు ఆపాదించడం సరికాదని షర్మిల చంద్రబాబుకు హితవు పలికారు. వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అన్నారు. వైఎస్సార్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదన్నారు. తెలుగు వారి ఆస్తి అన్నారు. వారి గుండెల్లో ఆయన స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందన్నారు. వైసీపీ మీద ఉన్న కోపాన్ని వైఎస్సార్ మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి తెలిపారు. వైసీపీలో వైఎస్సార్ లేదని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అన్నారు.

# బీజేపీ టార్గెట్ అదే.. మిస్డ్ కాల్ ఇవ్వాలన్న కేంద్రమంత్రి బండి సంజయ్!




హైదరాబాద్ : బీజేపీ మెంబర్ షిప్ డ్రైవ్ లో భాగంగా తెలంగాణా రాష్ట్రంలో 77 లక్షల మందిని సభ్యులుగా చేర్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. బీజేపీ సభ్యత్వం కావాలంటే 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు.తెలంగాణలోరామరాజ్యం స్థాపన కోసం నడుం బిగించి పోరాడాలన్నారు.ఏ స్వార్ధం లేకుండా పోరాడిన వాళ్లే నిజమైన బీజేపీ కార్యకర్తలన్నారు.

**బీజేపీని బలోపేతం చెయ్యాలి**

తెలంగాణలో అతి తక్కువ కాలంలో తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్న బండి సంజయ్, బీజేపీని బలోపేతం చెయ్యాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడే కార్యకర్తలకు టిక్కెట్లు ఇవ్వాలన్నదే పార్టీ లక్ష్యం అన్నారు.బీజేపీ సభ్యత్వ నమోదును కార్యకర్తలంతా సీరియస్ గా తీసుకోవాలన్నారు. సామాన్య కార్యకర్తలు ప్రధానమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగిన చరిత్ర ఒక్క బీజేపీలోనే సాధ్యం అన్నారు.

**బీజేపీలో కష్టపడిన వారికి గుర్తింపు**

తాను ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రి అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు.2019కి ముందు నార్త్ బ్లాక్ లోకి వెళ్లలేక బయట నుండే సెల్ఫీ తీసుకున్న చరిత్ర నాదని, నేడు అదే నార్త్ బ్లాక్ లో కేంద్ర మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నానన్నారు. గుర్తింపు కోసం ఎవరూ పనిచేయాల్సిన అవసరం లేదు. కష్టపడి కమిట్ మెంట్ తో పనిచేస్తే బీజేపీలో గుర్తింపు తథ్యం అన్నారు.

**అత్యధిక సభ్యత్వం చేయించాలని పిలుపు**

తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి 77 లక్షల ఓట్లు వచ్చినయ్ 77 లక్షల మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించేందుకు ప్రయత్నం చెయ్యాలన్నారు. స్థానిక సంస్థల్లో టిక్కెట్ ఆశిస్తున్న నాయకులంతా... మీ మీ గ్రామాలు, మండలాల్లో అత్యధిక సభ్యత్వం చేయించండని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా బీజేపీ సభ్యత్వాన్ని నమోదు చేయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**నేడు నా బూత్ నా కార్యశాల సభ్యత్వ నమోదులో పాల్గొన్న బండి సంజయ్**

కరీంనగర్ చైతన్యపురిలోని బీజేపీ జిల్లా కార్యాలయా నికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ 'నా బూత్ నా కార్యశాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పోలింగ్ బూత్ ల పరిధితలో అత్యధికంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించేలా కృషి చేయాలని కోరారు.

**బీజేపీ సభ్యత్వం కోసం నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వమన్న బండి సంజయ్**

బీజేపీ సభ్యత్వం కావాలనుకునే వాళ్లంతా వెంటనే 880000 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. కరీంనగర్ జిల్లాలోని కార్మిక సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార, వృత్తి సంఘాలతోపాటు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరినీ కలిసి బీజేపీ సభ్యత్వం తీసుకునేలా కృషి చెయ్యాలని అన్నారు.

# ప్రభుత్వం సిగ్గుపడాలి.. తిరుమలలో రోజా ఘాటు విమర్శలు



అమరావతి : ఏపీలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని, ఎక్కడ చూసినా మర్డర్లు, మానభంగాలు, బాత్ రూమ్ లో హిడెన్ కెమెరాల వంటి ఘటనలు జరుగుతున్నాయని, నేరస్థులకు ఇంత ధైర్యం రావడానికి కారణం ప్రభుత్వమేనని తీవ్ర విమర్శలు చేశారు మాజీ మంత్రి రోజా.ఇలాంటి పరిస్థితులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని అన్నారు. గతంలో దిశ యాప్ వంటి ఏర్పాట్ల ద్వారా ప్రభుత్వం నిందితుల్ని వెంటనే పట్టుకుని 24గంటల్లోనే శిక్షించిందని గుర్తు చేశారామె. జగనన్న పాలనలో ఇలాంటి ఘోరాలెప్పుడూ జరగలేదన్నారు. 9 ఏళ్ల బాలికను చంపేసి ముక్కలు ముక్కలుగా చేస్తే 60రోజులవుతున్నా అమ్మాయి శవాన్ని కనిపెట్టలేని దుస్థితి పోలీస్ యంత్రాంగానిదని మండిపడ్డారు రోజా. తిరుమల శ్రీవారి దర్శనం తర్వాత బయట మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారామె.వైసీపీ అధికారంలో ఉండగా కనీసం నెలకోసారి అయినా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం రోజాకి ఆనవాయితీ. ఇటీవల కాలంలో ఆమె కాస్త గ్యాప్ తీసుకున్నారు. తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారామె. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలను ప్రస్తావించిన రోజా, ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. మదనపల్లెలో రెవెన్యూ ఫైల్స్ దగ్ధమైన ఘటనపై శ్రద్ధ పెట్టిన పోలీసులు, రాష్ట్రంలో ఆడపిల్లలకు అన్యాయం జరిగితే ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. కాలేజీ హాస్టల్ లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని విద్యార్థినులు ఆరోపిస్తుంటే, అలాంటిదేమీ లేదని జిల్లా ఎస్పీ చెప్పడం సిగ్గుచేటన్నారు రోజా.కొత్త ప్రభుత్వం వచ్చాక కాలేజీల్లో మళ్లీ ర్యాగింగ్ భూతం పెట్రేగిపోతోందన్నారు రోజా. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ తో ఓ విద్యార్థిని చంపేశారన్నారు. కలికిరి జేఎన్టీయూ కాలేజీలో ర్యాగింగ్ తో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని గుర్తు చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం పై పెట్టిన శ్రద్ధ, ఆడపిల్లలు,

# పాకిస్థాన్‌పై పెంటగాన్‌కు ప్రేమ తగ్గలే: అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు



న్యూఢిల్లీ : పాకిస్థాన్ నిఘా సంస్థ ఉగ్ర సంస్థలతో అంటకాగుతోం దని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (మాజీ) హెచ్ ఆర్ మెక్‌మాస్టర్ పేర్కొన్నారు.ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పాకిస్థాన్‌కు సాయం ఆపే విషయంలో విదేశాంగశాఖ, పెంటగాన్‌ల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొందని ఆయన ఇటీవల రాసిన పుస్తకంలో వెల్లడించారు. 'ఎట్ వార్ విత్ అవర్ సెల్వ్స్: మై టూర్ ఆఫ్ డ్యూటీ ఇన్ ది ట్రంప్స్ వైట్‌హౌస్' అనే పుస్తకంలో ఆయన అమెరికా నుంచి పాక్‌కు ఎలా సాయం అందుతోందో వెల్లడించారు. నాటి రక్షణ మంత్రి జిమ్ మాటిస్ ఇస్లామాబాద్‌కు 150 మిలియన్ డాలర్ల విలువైన సాయుధ ప్యాకేజీ ఇవ్వాలని తీవ్రంగా యత్నించారు. దీనిలో సైనిక వాహనాలు కూడా ఉన్నాయి. అయితే ట్రంప్ కార్యవర్గం దీనిని ఆపేసిందని మెక్‌మాస్టర్ వెల్లడించారు."ట్రంప్ చెప్పిన మార్గదర్శకాల మేరకు ఇలాంటి పనులు చేయకుండా అమెరికా విదేశాంగశాఖ, రక్షణశాఖలను ఆపడం చాలా కష్టం. ఈ వైరుధ్యాన్ని నేను దక్షిణాసియా వ్యూహంలో గుర్తించాను. దీనిలో పాకిస్థాన్‌కు అన్నిరకాల సాయాలను సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. ఏవో కొన్ని చిన్నపాటి మినహాయింపులే ఉన్నాయి. అదే సమయంలో మ్యాటిస్ ఇస్లామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకొన్నారు. మరోవైపు పెంటగాన్ కూడా సైనిక వాహనాలతో కూడిన 150 మిలియన్ డాలర్ల మిలటరీ ప్యాకేజీని పాక్‌కు కానుకగా ఇచ్చేందుకు సిద్ధమైంది" అని పుస్తకంలో పేర్కొన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే మెక్‌మాస్టర్ రక్షణ మంత్రి మాటిస్, సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ గీనా హస్పెల్, ఇతర సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. "ఉగ్రవాదానికి పాక్ సాయపడటం ఆపేవరకు అధ్యక్షుడు (ట్రంప్) ఎటువంటి సాయం ఇవ్వొద్దని పలుమార్లు స్పష్టంగా చెప్పారు. అక్కడి ఉగ్ర సంస్థలు అఫ్గానీ ప్రజలను, అమెరికన్లను, సంకీర్ణ బలగాలను చంపుతున్నాయి. పాక్‌కు డబ్బు వెళ్లకూడదని నేను కోరుకుంటున్నానంటూ ట్రంప్ చెప్పిన మాటలు మనం విన్నాం" అని మెక్‌మాస్టర్ చెప్పారు.

**అమెరికాకు అవమానమే..**

ఇక మాటిస్ ఆ ఆయుధ ప్యాకేజీని ఆపేసినా.. ఇతర సాయాలు మాత్రం కొనసాగించారని మెక్‌మాస్టర్ పేర్కొన్నారు. ఓవైపు ట్రంప్ ట్విటర్‌లో "పాకిస్థాన్‌కు 15 ఏళ్లలో 33 బిలియన్ డాలర్లు ఇచ్చి అమెరికా మోసపోయింది. అంత సొమ్ము తీసుకొని వారు మాకు అబద్ధాలు చెప్పారు. ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు కల్పించారు.." అంటూ ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే.మరోవైపు జిమ్ మాటిస్ ఇస్లామాబాద్ పర్యటనకు వెళ్లే సమయంలోనే పాక్ లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌ను విడుదల చేయడం అమెరికాకు అవమానకరమని మెక్‌మాస్టర్ పుస్తకంలో పేర్కొన్నారు. అంతేకాదు.. కొందరు బందీల విషయంలో పాక్ ఐఎస్ఐకు, ఉగ్రవాదులకు మధ్య ఉన్న బంధం బహిర్గతమైందని పేర్కొన్నారు.

# వణికించిన విలయం.. చేయివీడని స్నేహం



పుథుమాలా: కేరళలోని వయనాడ్‌లో సరిగ్గా నెలరోజుల కిందట ప్రళయతాండవం చేసిన ప్రకృతి ఈ యువజంటకు విషమపరీక్షనే పెట్టింది. చూరాల్‌మల గ్రామానికి చెందిన ఎస్.శ్రుతి (24) నిశ్చితార్థం ఆమెకు చిరకాల మిత్రుడైన జెన్సన్ (27)తో జూన్ 2న జరిగింది.మతాంతర వివాహమైనా ఇరు కుటుంబాలు పెద్దమనసుతో ఆశీర్వదించి డిసెంబరులో పెళ్లి జరిగేలా నిశ్చయించాయి. అంతా సవ్యంగా జరిగిపోతుందనుకొన్న దశలో జులై 30 నాటి వరదల్లో మట్టిచరియలు మృత్యువుగా మారి వయనాడ్‌ను అతలాకుతలం చేశాయి. శ్రుతి కుటుంబంలో ఆమె తల్లిదండ్రులు సహా 9 మంది సజీవసమాధి అయ్యారు. కోజికోడ్ జిల్లా సమీప ఆసుపత్రిలో అకౌంటెంటుగా పనిచేస్తున్న శ్రుతి ఒక్కరే ఆ కుటుంబంలో మిగిలారు.ఈ విషాద సమయంలో ఆమె చేయిని ఒక్కక్షణం కూడా వీడని స్నేహితుడు తనకు కొండంత అండగా నిలిచాడు. కార్ల క్లీనింగ్ కంపెనీలో పనిచేసే జెన్సన్ తన ఉద్యోగం కూడా వదులుకొని మృతదేహాల వెదుకులాటలో, అధికారులను ఆరా తీయడంలో, గుర్తించిన పార్థివదేహాల అంత్యక్రియల్లో అనుక్షణం శ్రుతి వెన్నంటే ఉన్నాడు. వరద ప్రాంతాల్లో ప్రధాని పర్యటనకు వచ్చినపుడూ ఇద్దరూ కలిసే మోదీతో మాట్లాడారు. స్థానిక టీ ఎస్టేటు ఇచ్చిన స్థలాన్ని తాత్కాలిక శ్మశానవాటికగా మార్చిన జిల్లా అధికారులు 47 మృతదేహాలను, 209 మృతుల అవశేషాలను ఇక్కడ ఖననం చేశారు. కుటుంబసభ్యులకు నివాళులు అర్పించేందుకు గురువారం ఈ శ్మశానవాటికకు శ్రుతి, జెన్సన్ వచ్చారు. ఆర్భాటం లేకుండా సెప్టెంబరులో తాము రిజిస్టర్ వివాహం చేసుకుంటామని, జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటామని అక్కడే సమాధుల మధ్య ప్రమాణం చేశారు.

# విద్యార్థుల లైఫ్‌తో చెలగాటం ఆడకండి, ఇది చాలా సీరియస్ - వైఎస్ జగన్



అమరావతి : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలోని బాలికల హాస్టల్ లో సీక్రెట్ కెమెరాలు పెట్టారనే ఆరోపణల వేళ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని విమర్శించారు. ఈ మధ్య చాలా స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ అయిందని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సీఎం కుమారుడే విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ చంద్రబాబు పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీపై బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్ బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వ పెద్దలు, యంత్రాంగం అంతా మునిగిపోయి పాలనను గాలికొదిలేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ సహా గవర్నమెంటు రెసిడెన్షియల్ స్కూళ్లలో కలుషితాహారం కారణంగా వందలమంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నా, వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందన అత్యంత దారుణంగా ఉంది.ముఖ్యమంత్రి కొడుకే విద్యాశాఖ మంత్రి కావడంతో అసలు ఏమీ జరగలేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పిల్లలకు నాణ్యతతో, రోజూ ఒక మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద పథకాన్నీ అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారు. మరోవైపు గుడ్లవల్లేరు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు పెట్టినట్టుగా వస్తున్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. విద్యార్థుల జీవితాలను అతలాకుతలంచేసే ఘటన ఇది. చంద్రబాబుగారూ ఇకనైనా మేలుకోండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి, వారి భవిష్యత్తును పణంగా పెట్టకండి.

**అసలేం జరిగిందంటే..**

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఓ కాలేజీలో బాలికల హాస్టల్ బాత్రూంలో సీక్రెట్ కెమెరాలను కొందరు విద్యార్థినులు గురువారం గుర్తించి హాస్టల్ వార్డెన్కు కంప్లైంట్ చేశారు. దీనిపై అర్ధరాత్రి విద్యార్థినులు ఆందోళన కూడా చేశారు. ఈ క్రమంలో కాలేజీ ఆవరణలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అదే కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ అమ్మాయే ఈ హిడెన్ కెమెరాలు పెట్టిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. తన బాయ్ ఫ్రెండ్ కోసం ఆ బాలిక ఇంత దారుణానికి ఒడిగట్టినట్లు చెబుతున్నారు. సీఎం ఆదేశాలతో ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్, ఎస్పీలను విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిందని.. దోషులు ఎంతటివారైనా వదిలేది లేదని మంత్రి తేల్చి చెప్పారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేఏ పాల్ పిలుపు



హైదరాబాద్ : తెలంగాణలో టీడీపీ భూస్థాపితం అయ్యిందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేస్తున్నామని, రాష్ట్ర ప్రజలు తమ పార్టీలోకి వచ్చి, అవినీతి లేని రాష్ట్రాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.భవనాలను కూలగొట్టడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారత రత్న ఇవ్వాలని కేఏ పాల్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలు సంతలో పశువుల్లా అమ్ముడు పోతున్నారని, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన వారంతా అమ్ముడుపోయినవారేనని కేఏ పాల్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద న్యాయ పోరాటం చేస్తామని, దోచుకోవడంలో, దాచుకోవడంలో కొంత మంది నేతలు బిజీగా ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి మీద గౌరవంతో వరంగల్లో బాబూమోహన్‌కి టికెట్ ఇవ్వలేదని చెప్పారు.

# JPC Meeting On Waqf Board: Heated Argument Erupted

The second JPC meeting on the Waqf Board, Waqf (Amendment) Bill 2024, held on Friday. The meeting turned contentious as heated arguments erupted between BJP members and Opposition MPs.Muslim organizations invited to the meeting expressed strong reservations about the proposed amendments.During the marathon session, tensions rose as Opposition MPs frequently interrupted BJP parliamentarians. This led to accusations from BJP members that they were being prevented from presenting their views. In response, Opposition MPs accused the ruling party of disregarding democratic norms and resorting to personal attacks.A particularly intense exchange occurred between BJP's Dilip Saikia and AAP's Sanjay Singh. Singh criticized the BJP, claiming that the party neither understands nor adheres to the Constitution. He also accused the BJP of being more focused on "grabbing power" than on governance. Singh further highlighted issues in Delhi, where the AAP is in power, mentioning the arrest of party leaders and the proposal to empower District Collectors to decide on disputed Waqf property ownership, including non-Muslims in Waqf boards.The concept of 'Waqf by User' also sparked considerable debate among MPs. AIMIM MP Asaduddin Owaisi, opposing the Bill, submitted a written note to JPC head Jagdambika Pal. A heated argument between Owaisi and BJP's Abhijit Gangopadhyay further escalated tensions, with Owaisi protesting what he perceived as an "insulting" remark.The boiling point was reached when Opposition MPs staged a walkout after a representative from a Muslim body was denied the opportunity to speak for a second time. Among those who walked out were Owaisi, A. Raja, Imran Masood, Mohammad Abdulla, and Arvind Sawant. However, they later returned to the meeting.Opposition MPs seized



the opportunity to poke fun. He questioned whether the Bill was for India or "Akhand Bharat."Muslim organizations, including the All India Sunni Jamiat-e-Ulama, formally submitted their objections to the Waqf Bill in JPC meeting on Waqf Board. They argued against the interference of government in matters pertaining to the Waqf, which is central to the Muslim community. The Indian Muslim for Civil Rights also criticized the Bill. The outfit's president, former MP Mohammad Adeeb, labeled it as "illegal" and accusing the government of meddling in religious affairs.At the previous Joint Parliamentary Committee meeting on August 22, several Opposition members had already voiced concerns that the Bill's provisions violated fundamental rights, including freedom of expression, religious freedom, and equality. These concerns continued to dominate the discussions in the second meeting, with the next rounds scheduled for September 5 and 6.

# Sanjay Roy, upset with 'roti-sabzi', demanded egg chowmein in jail

Kolkata doctor's rape-murder: Sanjay Roy, the main accused in the Kolkata doctor rape-murder case wh is currently detained at Presidency correctional home, has reportedly shown dissatisfaction with the meals provided in the prison.Upset with the basic "roti-sabzi" meal, Sanjay Roy demanded to be served egg chowmein instead, News18reported citing unnamed sourced.HT could not independently verify the news.As per prison regulations, all inmates must eat the same food that is prepared for everyone, so his request was denied.The sources from the prison told news portal that that Sanjay Roy became agitated when served the standard roti and vegetables, but after being reprimanded by the jail staff, he eventually agreed to eat the meal.Earlier, upon his transfer from CBI custody to the correctional home, Sanjay Roy had requested extra time to sleep and was noted to be muttering to himself. However, after a few days, he seemed to return to his normal state, News18 added.So far, the investigation into the rape-murder of the Kolkata doctor has resulted in only one arrest, that of Kolkata Police civic volunteer Sanjoy Roy, who currently remains in judicial custody.

**RG Kar hospital rape-murder: CBI continues to quiz Sandip Ghosh**

On Friday, tbe Central Bureau Investigation summoned former principal of RG Kar Medical College Sandip Ghosh for the 14th consecutive day for questioning in connection with its probe into the case.Sandip Ghosh, officials said, has already been quizzed by the agency for over 140 hours, news agency PTI reported.Besides the gruesome crime, Sandip Ghosh is also under the agency's lens in the financial misconduct case at the hospital in which the sleuths have already registered an FIR against him and other



entities.Agency officials also searched and questioned the former principal at his residence last Sunday.Sandip Ghosh was seen walking inside the CGO Complex in Salt Lake, which houses the agency's eastern regional headquarters, at around 10.45am.On Thursday, multiple CBI teams visited the state-run RG Kar hospital as part of its ongoing investigations.

# HYDRAA Notices To Jagan's Lotus Pond



In the most significant update pertaining to the Telugu states political atmosphere, Jagan Mohan Reddy's Lotus Pond Palace has received notices from the HYDRAA, the brainchild of Revanth Reddy which is bringing down illegal constructions in the city.HYDRAA served notices to Jagan's house in Lotus Pond, citing that the property has been built in the Lotus Pond water body encroachment area. The demolition notice is a legal reminder that the construction in the encroachment area must be taken down immediately or else HYDRAA will carry on with the demolition.Earlier, the security arrangements in front of Jagan's Lotus Pond palace were demolished by the GHMC officials amidst complaints that these extensions were barging into the public road.But in a significant move now, HYDRAA has served notice to the entire house which must come as a rude shock to everyone involved. With this, Revanth Reddy has made it clear that he isn't fazed even by ex CM Jagan Mohan Reddy when it comes to illegal constructions. It shall be interesting to see how Jagan reacts to this complex scenario.

# China is a 'unique problem' because...: S Jaishankar on India-China relations

External Affairs Minister S Jaishankar on Sunday at the ET World Leaders Forum said that China is a 'unique problem' because it is a unique polity and economy.Jaishankar said, "It's not just an Indian problem. If today people are complaining about trade deficits with China, it is because decades ago, we all consciously chose to overlook the nature of Chinese production and the advantages which they enjoyed in a system where they got a level playing field with all the advantages that they brought to bear.""There is a general China problem. We are not the only country in the world that is having a debate about China. Go to Europe and ask them, what is today among your major economic or national security debates? It's about China. Look at the United States, it's obsessed with China, and rightly so in many ways," Jaishankar further said.Jaishankar had earlier said in an interview to PTI,that India under the leadership of Prime Minister Narendra Modi has been focusing on enhancing domestic manufacturing in the last 10 years as there was a neglect of the sector before 2014 that created many problems for the country.He also suggested that the lack



of focus in the past on the manufacturing sector is linked to the upward trajectory in India-China trade notwithstanding New Delhi's approach that normalisation of ties with Beijing is dependent on the resolution of the eastern Ladakh border row."We need to be confident. I am clear that international politics and international relations are competitive. I have a neighbour like China. I have to learn to compete," he said."By my complaining, China is not going to stop doing things. If I do not build up my strength at home, our foreign policy will be as good as our domestic policy," Jaishankar said. "It is a function of our domestic policy that if I can actually build up my economy, if I can build up my manufacturing if I can create the kind of capabilities which today I am trying to do, I think you are going to find the foreign policy has much more resources and much more tool in its toolkit to actually influence the world," he added.His response came to a query on why India's bilateral trade volume with China is going up when New Delhi has been insisting that the ties cannot be normal if the border situation is abnormal.Jaishankar suggested that such a scenario has arisen as adequate attention to the manufacturing sector was not given before 2014 in the country.In the last few years, the government has been making efforts to expand manufacturing in a number of critical areas as part of an aim to de-risking from China.There has also been a greater focus on India acquiring critical technologies to minimise import dependency. "When you talk about trade, what has happened is in many ways, the fact that we actually neglected manufacturing in this country. That in many ways, we did not give the kind of support to our manufacturers, especially our small and medium enterprises," Jaishankar said.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

# రేసింగుకి స్వయంభు బ్యూటీ రెడీ

సంయుక్త మీనన్ 2016లో 'పాప్‌కార్న్' అనే మలయాళం సినిమాతో హీరోయిన్‌గా అడుగుపెట్టి, 2018లో 'కలరి' సినిమాతో తమిళ సినీరంగానికి పరిచయమై, కళ్యాణ్ రామ్ నటించిన బింబిసారతో టాలీవుడ్‌లో ప్రవేశించాలనుకున్నా, ఈ బ్యూటీకి 2022లో విడుదలైన 'భీమ్లా నాయక్' మొదటి సినిమాగా రిలీజయింది. ఆమె 2022లో గాలిపట 2 తో కన్నడ సినీ రంగంలోకి పరిచయమైంది.ప్రస్తుతం ట్యాలెంటెడ్ స్టార్ నిఖిల్ సరసన 'స్వయంభు'లో నటిస్తోంది సంయుక్త మీనన్. ఇంతకుముందు జాతీయ అవార్డ్ గ్రహీత ధనుష్ తో కలిసి సర్ (వాతి) లో.. కళ్యాణ్ రామ్ తో బింబిసార .. సాయిధరమ్ తేజ్ తో విరూపాక్ష లో నటించింది. ఇవన్నీ విజయాలు సాధించడమే గాక నటిగా మంచి పేరు తెచ్చాయి. సంయుక్త ఇప్పటికే టాలీవుడ్ లో పాపులర్ హీరోయిన్.ఈ బ్యూటీకి సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ఉంది. అందానికి అందం ప్రతిభతో తన రేంజును పెంచుకున్న సంయుక్త ఫిట్‌నెస్ ఫ్రీక్ గా హృదయాలను కొల్లగొడుతోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ పాన్ ఇండియన్ సినిమాల్లో నటిస్తోంది. తదుపరి స్వయంభు విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. బాలీవుడ్ లో మహారాణి– క్వీన్ ఆఫ్ క్వీన్స్ అనే చిత్రంలో సంయుక్త నటిస్తోంది. అలాగే మోహన్ లాల్ ప్రధాన పాత్ర పోషిస్తున్న రామ్ అనే మలయాళ చిత్రంలోను నటిస్తోంది.మరోవైపు సంయుక్త సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్– వీడియోలకు మంచి ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక రేసు గుర్రంతో సన్నిహితంగా సంయుక్త ఇచ్చిన ఫోజ్ ఇంటర్నెట్ లో అందరి మనసులు గెలుచుకుంది. తెలుగు నలుపు చాలర చొక్కా తొడుక్కుని, బ్లాక్ స్పోర్ట్ ఇన్నర్ లో కనిపించిన సంయుక్త, తలకు హెల్మెట్ ని ధరించి రేసర్ లా మారిపోయింది. ఈ ఫోటోగ్రాఫ్ తనలోని గట్స్‌ని ఎలివేట్ చేసిందని చెప్పాలి.సంయుక్త మీనన్ 1995 సెప్టెంబరు 11న కేరళ రాష్ట్రం, పాలక్కడ్‌లో జన్మించింది. చిన్మయ విద్యాలయలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి.. త్రిసూర్‌లో ఎకనామిక్స్ లో డిగ్రీ పట్టా అందుకుంది.

# సంక్రాంతికి వస్తున్నాం.. టైటిల్ ఇదే!



తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి అతిపెద్ద ఫెస్టివల్. ఈ సీజన్ లో టాలీవుడ్ నుంచి స్టార్ హీరోల సినిమాలు ఎక్కువగా ప్రేక్షకుల ముందుకి వస్తూ ఉంటాయి. సంక్రాంతి రేసులో ఎవరు పోటీ ఉన్నా కూడా ప్రేక్షకుల నుంచి అన్ని సినిమాలకి మంచి ఆదరణ ఉంటుందని ట్రేడ్ పండితులు చెబుతూ ఉంటారు. అయితే అది స్టార్ హీరోలకి ఎక్కువ వర్తిస్తుంది. చిన్న హీరోల సినిమాలు పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటే మౌత్ టాక్ తో సంక్రాంతి విన్నర్ గా మారే ఛాన్స్ ఉంటుంది.ఈ ఏడాది మహేష్ బాబు, వెంకటేష్, నాగార్జున లాంటి ముగ్గురు స్టార్స్ తో పోటీ పడి హనుమాన్ చిన్న సినిమాగా రిలీజ్ అయ్యింది. మూవీకి హిట్ టాక్ రావడంతో సంక్రాంతి విన్నర్ గా నిలిచింది. వరల్డ్ వైడ్ గా 300 కోట్ల వరకు కలెక్షన్స్ ని అందుకుంది. ఇదిలా ఉంటే వచ్చే ఏడాది సంక్రాంతికి ఇప్పటి నుంచే హీరోలు కర్చీఫ్ లు వేసేస్తున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమాని జనవరి 10న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.బాలకృష్ణ కూడా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వస్తాడనే టాక్ వినిపిస్తోంది. అలాగే విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తోన్న సినిమాని కూడా సంక్రాంతికి రిలీజ్ చేస్తారంట. మరికొన్ని సినిమాలు కూడా సంక్రాంతి రేసులోకి వచ్చే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే సంక్రాంతికి రిలీజ్ అయ్యే ఒక సినిమా కోసం "సంక్రాంతికి వస్తున్నాం" అనే టైటిల్ ని రిజిస్టర్ చేయించారంట. ఈ టైటిల్ బట్టి ఎంటర్టైన్మెంట్ జోనర్ లో మూవీ ఉంటుందని అర్ధమవుతోంది.అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ హీరోగా తెరకెక్కుతోన్న సినిమాకి ఈ టైటిల్ ని పెడుతున్నట్లు చాలా కాలంగా ప్రచారం నడుస్తోంది. దిల్ రాజు బ్యానర్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. సంక్రాంతి ఫెస్టివల్ దిల్ రాజుకి బాగా కలిసొచ్చే టైం. గతంలో దిల్ రాజు బ్యానర్ నుంచి చాలా మూవీస్ సంక్రాంతికి రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యాయి. అందుకే వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాని కూడా అదే టైంకి ఫిక్స్ చేశారు.సంక్రాంతికి వస్తున్నాం టైటిల్ కూడా ఈ సినిమా కోసమే పెట్టి ఉంటారనే ప్రచారం నడుస్తోంది. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియాల్సి ఉంది. ఈ ఏడాది వెంకటేష్ సంక్రాంతి రేసులో సైంధవ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. వచ్చే ఏడాది మాత్రం హిట్ కొట్టే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది.

# ఆత్రేయ దారికొచ్చాడు.. ఇక సైంధవ్ డైరెక్టర్ ఏం చేస్తాడో?



నేచురల్ స్టార్ నాని సరిపోదా శనివారం సినిమాతో తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సినిమాతో మరో సూపర్ హిట్ ని నాని తన ఖాతాలో వేసుకోబోతున్నాడని చెప్పవచ్చు. థియేటర్స్ లో మూవీకి మంచి వసూళ్లు వస్తున్నాయి. గతంలో వివేక్ ఆత్రేయ అంటే సుందరానికి సినిమాతో నానికి ఫ్లాప్ ఇచ్చాడు. మరల ఇప్పుడు సరిపోదా శనివారంతో సూపర్ హిట్ ఇచ్చి లైన్ లోకి వచ్చాడని సినీ విశ్లేషకులు అంటున్నారు.%ఇక సరిపోదా శనివారం సినిమాకి వచ్చిన పాజిటివ్ టాక్ తో ఉత్సాహంగా ఉన్న నాని నెక్స్ట్ మూవీని స్టార్ట్ చేయడానికి రెడీ అవుతున్నాడు. నాని నెక్స్ట్ ప్రాజెక్ట్ లో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. కెరియర్ లో ఫస్ట్ టైం నాని పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటించబోతున్నాడు. అది హిట్ ఫ్రాంచైజ్ లో వస్తోన్న పార్ట్ 3 మూవీలో కావడం విశేషం. హిట్ 2 మూవీ క్లైమాక్స్ లోనే నెక్స్ట్ పార్ట్ లో నాని హీరోగా కనిపించబోతున్నట్లు రివీల్ చేశారు.ఇప్పటికే శైలేష్ కొలను ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసి ప్రీప్రొడక్షన్ స్టార్ట్ చేసేసాడంట. నాని కూడా గ్యాప్ తీసుకోకుండా వెంటనే హిట్ 3ని పట్టాలు ఎక్కించడానికి రెడీ అయిపోయాడు. క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమా ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే హిట్ 3 మూవీ లాంచింగ్ కి ముహూర్తం ఫిక్స్ చేసారంట. సెప్టెంబర్ 5న అఫీషియల్ గా హిట్ 3 చిత్రాన్ని నాని స్టార్ట్ చేయబోతున్నాడంట.తన వాల్ పోస్టర్ బ్యానర్ లోనే హిట్ 3 మూవీ తెరకెక్కబోతోందని తెలుస్తోంది. ఈ ఏడాది సైంధవ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శైలేష్ కొలను డిజాస్టర్ ని ఖాతాలో వేసుకున్నారు. అంతకు ముంది శైలేష్ హిట్1, 2 సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు. హిందీలో హిట్1 రీమేక్ చేయగా అక్కడ ఫ్లాప్ అయ్యింది. దీంతో శైలేష్ కొలను ఖాతాలో రెండు హిట్స్, రెండు ఫ్లాప్స్ ఉన్నాయి.సైంధవ్ తో డిజాస్టర్ అందుకున్న శైలేష్ మరల తనకి కలిసొచ్చే క్రైమ్ థ్రిల్లర్ జోనర్ హిట్ ఫ్రాంచైజ్ తో బౌన్స్ బ్యాక్ అవుతాడా అనేది వేచి చూడాలి. ఇక హిట్ ఫ్రాంచైజ్ లో ఇప్పటికే రెండు సక్సెస్ లని నిర్మాతగా తన ఖాతాలో వేసుకున్న ఈ సారి హీరో కమ్ నిర్మాతగా ఎలాంటి హిట్ అందుకుంటాడు అనేది చూడాలి.

# కాంతారా స్టార్‌తో దేవర.. వైరల్ క్లిక్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర సినిమా సెప్టెంబర్ 27న రిలీజ్ కి రెడీ అవుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమాని కొరటాల శివ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఎన్టీఆర్ కి కన్నడనాట మంచి ఫాలోయింగ్ ఉంది. ఎన్టీఆర్ మదర్ సొంతూరు బళ్ళారి కావడంతో కన్నడ ప్రజలు ఎన్టీఆర్ ని తమవాడిగా అనుకుంటారు. అందుకే కర్ణాటకలో ఎక్కడికి వెళ్లిన ఎన్టీఆర్ కి ఘన స్వాగతం లభిస్తోంది.ఇదిలా ఉంటే జూనియర్ ఎన్టీఆర్ మంగళూరు ఎయిర్ పోర్ట్ లో కాంతారా స్టార్ రిషబ్ శెట్టితో కలిసి నడుస్తోన్న ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంగళూరు ఎయిర్ పోర్ట్ లో ఇద్దరు క్యాజువల్ గా నడుచుకుంటూ వెళ్తూ మాట్లాడుకుంటున్నట్లు ఆ ఫోటో ఉంది. ఈ ఫోటోని ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. ఈ ఫోటోలో రిషబ్ శెట్టి కంప్లీట్ గా పట్టు బట్టలతో ట్రెడిషనల్ స్టైల్ లో కనిపించాడు.ఇక జూనియర్ ఎన్టీఆర్ అయితే బ్లూ కలర్ షర్టు, ప్యాంట్ తో దర్శనమిచ్చాడు. అయితే ఏ సందర్భంలో వీరిద్దరూ మంగళూరు ఎయిర్ పోర్ట్ లో కలిశారనేది తెలియదు. రిషబ్ శెట్టి సొంత ఊరు మంగళూరు. ఆయన దర్శకుడిగా కెరియర్ స్టార్ట్ చేసింది కూడా మంగళూరు బేస్డ్ గా తెరకెక్కే సినిమాలతోనే. ఇక ఇద్దరు మాట్లాడుకుంటున్న విధానం బట్టి జూనియర్ ఎన్టీఆర్ ని రిసీవ్ చేసుకోవడానికి రిషబ్ శెట్టి వచ్చి ఉంటాడని ఎన్టీఆర్ ఫ్యాన్స్ భావిస్తున్నారు.రిషబ్ శెట్టి 2023కి గాను కాంతారా సినిమాలో పెర్ఫార్మెన్స్ కి బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు తీసుకున్నాడు. దేశ వ్యాప్తంగా రిషబ్ శెట్టికి సోషల్ మీడియాలో స్టార్ యాక్టర్స్ నుంచి విషెస్ లభించాయి. రిషబ్ శెట్టి, ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ మధ్య ఈ మధ్యకాలంలో మంచి బాండింగ్ ఏర్పడింది. వీరు రెగ్యులర్ గా కలుస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఎన్టీఆర్ హీరోగా రిషబ్ శెట్టి ఒక సినిమా చేస్తే బాగుంటుందనే మాట ఎన్టీఆర్ ఫ్యాన్స్ నుంచి వినిపిస్తోంది.ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమాని స్టార్ట్ చేశాడు. దేవర మూవీ రిలీజ్ తర్వాత డ్రాగన్ సినిమాని సెట్స్ పైకి తీసుకొని వెళ్లే అవకాశం ఉందంట. ప్రస్తుతం ఈ మూవీ కోసం క్యాస్టింగ్ ని ఫైనల్ చేసుకునే పనిలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

# జాతిరత్నాలు పిల్లకు ఈసారైనా కలిసొచ్చేనా?



టాలీవుడ్ ఇండస్ట్రీ తెలుగమ్మాయిలలో స్టార్ హీరోయిన్ రేంజ్ గుర్తింపు తెచ్చుకున్న వారు ఎవరైనా ఉన్నారా అంటే ఈ దశాబ్దంలో ఒక్కరు కూడా కనిపించరు. అయితే కొంతమంది భామలు మాత్రం హీరోయిన్ గా తమకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. టాలెంటెడ్ యాక్టర్స్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే వీరికి సరైన బ్రేక్ పడకపోవడం వలన స్టార్ హీరోలతో జతకట్టే ఛాన్స్ లు అందుకోలేకపోతున్నారనే మాట వినిపిస్తోంది.గత రెండు దశాబ్దాలలో స్టార్ హీరోలతో జతకట్టిన హీరోయిన్ అంటే ఒక్క అంజలి మాత్రమే కనిపిస్తోంది. ఇదిలా ఉంటే జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. మొదటి సినిమాతోనే నటిగా ఈ బ్యూటీ ప్రూవ్ చేసుకుంది. బేసిక్ గా థియేటర్స్ ఆర్టిస్ట్ కావడంతో జాతిరత్నాలు సినిమాలో చేసిన చిట్టీ క్యారెక్టర్ కి ఫరియా పూర్తి న్యాయం చేసింది. కచ్చితంగా ఫరియా తెలుగులో కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ అవుతుందని అందరూ భావించారు.అయితే ఎందుకనో ఆశించిన స్థాయిలో ఈ బ్యూటీకి ఛాన్స్ లు రాలేదు. ఫేమ్ ఉన్న హీరోలతో చెప్పుకోదగ్గ సినిమాలే చేసిన సక్సెస్ లు రాలేదు. జాతిరత్నాలు తర్వాత మేర్లపాక గాంధీ దర్శకత్వంలో లైక్ షేర్ సబ్ స్క్రైబ్ మూవీలో ఫరియా సంతోష్ శోభన్ కి జోడీగా నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. రావణాసుర మూవీలో నటించిన ఆమె సెకండ్ లీడ్ గా నటించింది. ఆ ఒక్కటి అడక్కు మూవీలో అల్లరి నరేష్ తో జతకట్టిన హిట్ రాలేదు.అయితే ఈ సారి మత్తు వదలరా 2 సినిమాతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ చిత్రం టీజర్ తాజాగా రిలీజ్ అయ్యింది. పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. మూవీలో ఆమె మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలోనే కనిపిస్తున్నట్లు అర్ధమవుతోంది. ఈ సినిమాకి రాజమౌళిలాంటి స్టార్ డైరెక్టర్ సపోర్ట్ ఉంది. ఈ మూవీతో అయిన ఫరియా అబ్దులా సక్సెస్ ని అందుకుంటుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. చాలా మంది హీరోయిన్స్ తో పోల్చుకుంటే ఫరియా హైట్ ఎక్కువ ఉంటుంది.ఈ హైట్ ఫరియాకి ఓ విధంగా ప్లస్ అవుతోంది. మరో విధంగా మైనస్ అవుతోందనే మాట వినిపిస్తోంది. యాక్టర్ గా ప్రూవ్ చేసుకున్న ఆమె హైట్ తో మ్యాచ్ చేయగలిగే హీరోలు టాలీవుడ్ లో చాలా తక్కువ ఉన్నారు. అయితే ఆమె టాలెంట్ ఇప్పటికే దర్శకుల దృష్టికిలో ఉండటంతో నటిగా మంచి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలు సొంతం చేసుకునే ఛాన్స్ ఉంది. డిఫరెంట్ క్యారెక్టర్స్ లలో ఆమెని రిప్రజెంట్ చేయడానికి స్కోప్ ఉంటుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఏదైనా ఆమెకి ఛాన్స్ లు పెరగాలంటే కమర్షియల్ బ్రేక్ మాత్రం రావాల్సిందే.

రాయల్ స్పోర్ట్స్

# అలా చేయడం.. బ్యాటర్ల కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే: హర్భజన్



భారత్‌లో టెస్టులు అనగానే స్పిన్ పిచ్‌లు తయా రుచేయడం సహజం. కానీ, గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. అదే మన బ్యాటర్లకూ ఇబ్బందిగా మారుతోం ది.గతంలో అంటే స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే బ్యాటర్లు ఉన్నారు. కానీ, ఇప్పుడు విరాట్ కోహ్లీ కూడా కాస్త ఇబ్బందిపడుతున్నాడు. ఇక యువ క్రికెటర్ల సంగతి ప్రత్యేకంగా చెప్పక్లర్లేదు. అయితే, ఇలాంటి పిచ్‌లను తయారుచేసేది టెస్టు రెండు లేదా మూడు రోజుల్లోనే ముగించాయలనే ఉద్దేశంతో అన్నట్లు భారత మేనేజ్‌మెంట్ పరిస్థితి ఉంది. ఈ విధానాన్ని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తప్పుబట్టాడు. ఇలా చేయడం వల్ల బ్యాటర్ల ఆత్మవిశ్వాసం దెబ్బతీసినవారమవుతామని వ్యాఖ్యానించాడు."టర్నింగ్ ఎక్కువగా ఉండే పిచ్‌లు తయారుచేసి ఆడుతున్నాం. మనం గెలవాలని కోరుకోవడంలో తప్పు లేదు. కానీ, కేవలం మూడు రోజుల్లోపే మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే ఆలోచన సరికాదు. సాధారణంగా పిచ్‌లు నాలుగో రోజు నుంచి స్పిన్‌కు అనుకూలంగా మారతాయి. బ్యాటర్లు కుదురుకోవడానికి కాస్త సమయం చిక్కుతుంది. ఇప్పుడు మొదటి రోజు నుంచే స్పిన్ పిచ్‌లను రూపొందించడం వల్ల బ్యాటర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసినట్లు అవుతోంది. ఇలాంటి పిచ్‌లపై ఎవరైనా సులువుగానే ఔట్ అవుతారు.ఈ సమస్యను చక్కదిద్దే అవకాశం ఉంది. నాణ్యమైన పిచ్‌లు అంటే పేస్‌తోపాటు స్పిన్‌కు అనుకూలంగా ఉండే వాటిని తయారుచేసి ఆడితే చాలు. ఇలాంటి వాటిపైనా భారత్‌నుఓడించే సత్తా మరే జట్టుకు లేదు. మనకూ అద్భుతమైన పేసర్లు ఉన్నారు. దాంతో పాటు స్పిన్ ఎటాక్ బలంగా ఉంది. కచ్చితంగా ఐదో రోజైనా టీమ్‌ఇండియానే గెలుస్తుంది. మంచి పిచ్‌పై బ్యాటర్లూ పరుగులు చేయగలగుతారు. బాగా స్కోరు చేసినప్పుడే వారి ఆత్మవిశ్వాసం ఉన్నతంగా ఉంటుంది. అలాగని మన బ్యాటర్లు స్పిన్‌ను ఆడటంలో ఇబ్బంది పడతారని అనుకోవడం లేదు" అని హర్భజన్ వ్యాఖ్యానించాడు. సెప్టెంబర్ 19 నుంచి భారత్ వేదికగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది.

# ఆ టోర్నీ ప్రారంభంలోగానే.. రెండు కీలక రూల్స్‌పై బీసీసీఐ నిర్ణయం!



దేశవాళీ క్రికెట్‌కు సంబంధించి బీసీసీఐ రెండు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఒకే ఓవర్‌లో రెండు బౌన్సర్లు రూల్ ఒకటి కాగా..ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఉంచాలా? తీసేయాలా? అనేది రెండో అంశం. ఈ రెండు నిబంధనలపై క్రికెట్ వర్గాల నుంచి ఇప్పటికే మిశ్రమ స్పందనలు వచ్చాయి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రెండు బౌన్సర్లకు అనుమతివ్వడంపై సానుకూలంగా ఉన్నప్పటికీ.. అది అంతర్జాతీయ మ్యాచుల్లో లేదనే వాదనా ఉంది. అక్కడ కేవలం ఒక్కటి మాత్రమే అనుమతి ఉంది. మరోవైపు ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వద్దని కొందరు.. దానివల్ల కొన్ని ప్రయోజనాలు ఉంటాయని మరికొందరు చెబుతున్నారు. దీంతో ఈ రెండు నిబంధనలపై త్వరలోనే సమీక్ష నిర్వహించేందుకు బీసీసీఐ సిద్ధమైంది.నవంబర్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (%వాహీూ%) ప్రారంభం కానుంది. ఇది టీ20 ఫార్మాట్‌లో జరిగే దేశవాళీ టోర్నీ. గత సీజన్‌లో రెండు బౌన్సర్ల రూల్‌ను పరిచయం చేసిన సంగతి తెలిసిందే. మరి ఈసారి అది కొనసాగుతుందా? లేదా? అనేది రాష్ట్ర క్రికెట్ సంఘాలకు అనుమానంగా ఉంది. బీసీసీఐ నిర్ణయం కోసం వేచి చూస్తున్నాయి. ప్రతి ఓవర్‌లో రెండో బౌన్సర్‌ను బౌలర్లు చాలా చక్కగా వినియోగించుకొని తమకు అనుకూల ఫలితాలను రాబట్టారు. ఇక ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఐపీఎల్‌లోనూ సక్సెస్ అయింది. కానీ, దీనివల్ల ఆల్‌రౌండర్ల సేవలను వినియోగించుకోలేకపోతున్నట్లు భారత కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అసలైన ఆల్‌రౌండర్లను ఈ రూల్ ఆపబోదని ఇటీవలే లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మెంటార్‌గా నియమితులైన జహీర్ పేర్కొన్నాడు. దీంతో సయ్యద్ ట్రోఫీ ప్రారంభంలోగానే బీసీసీఐ సమీక్షించి నిర్ణయం తీసుకుంటుందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే దేశవాళీ టోర్నీలకు సంబంధించి భవిష్యత్తు షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. కానీ, టోర్నీల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో స్టేట్ సంఘాలు ఉన్నాయి."ఇంపాక్ట్ ప్లేయర్, రెండు బౌన్సర్ల నిబంధనలపై పెద్దఎత్తున చర్చ సాగుతోంది. అదేవిధంగా ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి మెగా వేలం నిర్వహణపైనా ఫ్రాంచైజీలు ఒత్తిడి తెస్తున్నాయి. రైట్ టు మ్యాచ్ నిబంధన వద్దని చాలామంది డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దేశవాళీ క్రికెట్ టోర్నీ ప్రారంభంలోపే దీనిపై స్పష్టత వస్తుంది" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com